R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 143 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | మంగళవారం 12 సెప్టెంబర్ 2023 | పేజీలు -10 | వెల : 5

# హాట్ టాపిక్‌గా మారిన రాష్ట్ర రాజకీయాలు

## వైనాట్ 175అంటున్న వైకాపా శ్రేణులు

## సానుభూతి ఓట్లు శ్రీరామరక్ష అంటున్న టీడీపీ

## పొత్తుకి సిద్ధం అయిన జనసేన?



**అమరావతి, సెప్టెంబర్ 11,( జనసూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుతం హార్ట్ టాపిక్ గా మారాయి. ఏపీ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసు కొన్నాయి. ఎన్నికలకు సిద్ధం అవుతున్న సమయంలో చంద్రబాబు అరెస్ట్ దేశవ్యాప్తంగా సంచలనం అయ్యింది. దీని ద్వారా టీడీపీ సానుభూతి వస్తుందనే అంచనాలతో ఉంది. విదేశీ పర్యటనలో ఉన్న జగన్ సోమవారం రాత్రికి అమరావతికి చేరుకుంటున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 13న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నట్లు సమాచారం. ఇక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆపరేషన్ అపోజీషన్ ఢిల్లీ కేంద్రంగా ప్రారంభించనున్నన్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ పర్యటన. ముఖ్యమంత్రి జగన్ వై నాట్ 175 లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ప్రతిపక్షాన్ని ఆత్మరక్షణలోకి నెడుతూ పూర్తి పై చేయి సాధించేలా జగన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారనేది నిర్వివాదాంశం.

జగన్ ను ఓడించటమే లక్ష్యంగా చంద్రబాబు అరెస్ట్ తో ఆయనకు జనసేన మద్దతు చెప్పకనే తెలిపింది. చంద్రబాబు, పవన్ పొత్తు దాదాపు ఖాయమైందనిపిస్తోంది. బీజేపీ తమతో కలిసి వస్తుందనే అంచనాలతో ఉన్న చంద్రబాబు, పవన్ కు తాజా పరిణామాలతో డైలమాలో పడినట్లు తెలంస్తోంది. వీటి వెనుక ఢిల్లీ పెద్దలు ఉన్నారా లేదా అనేది మరో ఆసక్తికర చర్చ. దీంతో, పొత్తులపైన తాజా పరిణామాలు ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. ఈ సమయంలోనే లండన్ పర్యటన ముగించుకొని ఈ రాత్రి కి రాష్ట్రానికి ముఖ్యమంత్రి తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ ఈ నెల 13న ఢిల్లీకి వెళ్లనున్నట్లు -మిగతా2లో

## ఎంపీ అవినాశ్‌రెడ్డి బెయిల్ రద్దు
## పిటిషన్ 3 వారాలకు వాయిదా

పిటిషనర్ సునీతారెడ్డి తరఫున సిద్ధార్ద్ లూథ్రా వాదనలు

పిటిషనర్ సునీత విజ్ఞప్తి మేరకు మూడు వారాలకు వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడి



- చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ
- రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి చేపట్టిన బంద్ ప్రశాంతం
- మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు నారా లోకేష్
- టీడీపీ బంద్ కు మద్దతు తెలిపిన జనసేన, సీపీఐ,
  లోక్ సత్తా, జైభీమ్ పార్టీలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్రిక్తత!
- చంద్రబాబు అరెస్ట్, రిమాండ్ తో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ బంద్
- రోడ్లపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలను చేపట్టిన టీడీపీ
- టీడీపీ శ్రేణులను బలవంతంగా అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు




**అమరావతి, సెప్టెంబర్ 11):**

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్, రిమాండ్ నేపథ్యంలో ఏపీ అట్టుడుకుతోంది. రాష్ట్ర బంద్ కు టీడీపీ పిలుపునిచ్చింది. బంద్ కు జనసేన, సీపీఐ, లోక్ సత్తా, జైభీమ్ పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. బంద్ నేపథ్యంలో టీడీపీ శ్రేణులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన -మిగతా2లో



## స్కిల్ నుంచి సంక్రాంతి బెల్లం వరకూ అంతా స్కామే



- అడ్డంగా దొరికిపోయి కక్ష సాధింపు అని గగ్గోలా?
- బాబుకేమన్నా ప్రత్యేక రాజ్యాంగం ఉంటుందా?
- స్కిల్ నుంచి సంక్రాంతి బెల్లం వరకు ప్రతిదీ స్కామే
- చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్ష కానే కాదు
- గాల్లో విభూది సృష్టించినట్లు రూ. 371 కోట్లు కొట్టేశారు

**కాకినాడ**

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టైన ప్రధాన నిందితుడు చంద్రబాబుకు 14 రోజులు రిమాండ్ విధించడంపై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ అడ్డంగా దొరికిపోయి రాజకీయ కక్ష సాధింపు అని వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో స్కిల్ నుంచి సంక్రాతి బెల్లం వరకు అంతా స్కామేనని అన్నారు. చంద్రబాబు అరెస్టయినప్పటి నుంచి ఇది రాజకీయ కక్ష సాధింపని అదేపనిగా విమర్శిస్తున్నారు ప్రభుత్వానికి ఆ మిగతా2లో

## జగన్ భారీ మూల్యం చెల్లించబోతున్నారు



- చంద్రబాబు అరెస్ట్... 14 రోజుల రిమాండ్
- ప్రస్తుతం రాజమండ్రి జైలులో ఉన్న టీడీపీ అధినేత
- రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహించిన లోకేశ్
- చంద్రబాబు జోలికి వచ్చి జగన్ అతి పెద్ద తప్పు చేశాడని వ్యాఖ్యలు
- చంద్రబాబు జైలుకెళితే మంత్రులు సంబరాలు చేసుకుంటున్నారని ఆగ్రహం
- ఎంత కక్ష సాధింపుతో కేసు పెట్టారో అర్థమవుతోందని వెల్లడి

**రాజమండ్రి**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్ట్, రిమాండ్ నేపథ్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాముకు తలలోనే విషం ఉంటుందని, జగన్ కు ఒళ్లంతా విషమేనని అన్నారు. చంద్రబాబు జోలికి రావడం సైకో జగన్ చేసిన అతి పెద్ద తప్పు అని పేర్కొన్నారు. జగన్ రాజకీయంగా, వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించబోతున్నారని హెచ్చరిం చారు. జగన్ ను డైరెక్ట్ గా అడుతున్నా... నీ చరిత్ర ఏంటి? జగన్ నీపై ఎన్ని కేసులున్నాయి? వాటి వివరాలను మాలాగా పబ్లిగ్గా చెప్పగలవా? అంటూ సవాల్ విసిరారు. మిగతా2లో



## ఈ వయస్సులో అరాచకంగా అరెస్ట్

- 60 గంటలు నిద్రలేకుండా చేశారు: హర్షకుమార్
- పద్నాలుగేళ్లు సీఎంగా పని చేసిన వ్యక్తిని హింసించి, వేధించడం ఏమిటన్న హర్షకుమార్
- ఓ మానసిక రోగి సంతృప్తి కోసం కొన్ని వ్యవస్థలు పని చేస్తున్నాయని ఆగ్రహం
- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనకు అండగా ఉంటాం

2

# జగన్ భారీ మూల్యం చెల్లించబోతున్నారు

-మొదటి పేజి తరువాయి

జగన్ పై 38 కేసులున్నాయి... వాటిలో 10 సీబీఐ కేసులు, 7 ఈడీ కేసులు, 21 ఇతర కేసులున్నాయి... జగన్ పై కేసులు పదేళ్లుగా ట్రయల్ కూడా రావడంలేదు... జగన్ ఎంతగా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారో దీన్ని బట్టే అర్థమవుతోంది అని విమర్శించారు.

మా కంపెనీకి డబ్బు వచ్చిందంటున్నారు... ఎలా వచ్చిందో చెప్పలేకపోయారు... మా కంపెనీ వ్యవహారాలన్నీ పారదర్శకమే. మా కుటుంబ సభ్యులమే డైరెక్టర్లుగా ఉన్నాం. మా ఆస్తులు, వాటాలు, షేర్ల వివరాలు కూడా బయటపెట్టాం. ఎందుకీ దొంగ కేసులు, కక్ష సాధింపులు? అంటూ లోకేశ్ మండిపడ్డారు. 2021లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే, రెండేళ్ల తర్వాత, అది కూడా 36 మంది తర్వాత 37వ వాడిగా చంద్రబాబు పేరు చేర్చారని లోకేశ్ విమర్శించారు. ఇంతకంటే కక్ష సాధింపు ఉంటుందా? అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్ట్ ను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. జోహో సంస్థ సీఈవో శ్రీధర్ వెంబు తదితరులు ఖండించారని లోకేశ్ వెల్లడించారు. పింక్ డైమండ్, వివేకానందరెడ్డి హత్య, కోడి కత్తి కేసుల్లో ఎంత అబద్ధం ఉందో ఈ కేసులోనూ అంతే అబద్ధం ఉందని అన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబుకు, ఆయనకు చెందినవారి ఖాతాల్లోకి సొమ్ము వెళ్లిందన్న ఆరోపణలను నిరూపించలేకపోయారని తెలిపారు. "చంద్రబాబు ఎప్పుడూ ఉద్యోగాలు, పరిశ్రమలు, అభివృద్ధి గురించే ఆలోచిస్తారు. ప్రజలు, రాష్ట్రం, దేశం తప్ప మరేమీ ఆలోచించని వ్యక్తి చంద్రబాబు. దేశ రాజకీయాల్లో అరుదైన గుర్తింపు ఉన్న నేత చంద్రబాబు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని బిల్ గేట్స్, బిల్ క్లింటన్, ఫార్చ్యూన్ 500 సీఈవోలు కూడా చెబుతారు. ప్రజాసేవ తప్ప అవినీతి అనేది మా రక్తంలోనే లేదు. జగన్ కు పాలన అంటే తెలుసా? చంద్రబాబుపై అవినీతి మరక వేసేందుకు సైకో జగన్ ప్రయత్నిస్తున్నాడు. మేం ఇవాళ ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చి వివరణ ఇస్తున్నాం... నీపై ఉన్న కేసుల గురించి నువ్వు ప్రజలకు ముందుకు వచ్చి ధైర్యంగా చెప్పగలవా? బాబాయ్ హత్య కేసులో దోషులను కాపాడుతోంది నువ్వు కాదా? అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి సీబీఐ వస్తే... కర్నూలులో శాంతిభద్రతల సమస్య ఉందని సీబీఐకి పోలీసులను అడ్డుగా పెట్టింది ఎవరు?



తనపై ఉన్న అవినీతి బురదను జగన్ ఈ రాష్ట్రంలోని నేతలందరికీ అంటించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుపై అవినీతి ముద్ర పడలేదు కానీ, జగన్ సైకోయిజం ఎంత పరాకాష్ఠకు చేరుకుందో రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైంది. స్కిల్ డెవలప్ మెంట్ స్కాం అనేది ఒక ఫేక్ కేసు. చంద్రబాబు ఫోర్జరీ చేసినట్టు గానీ, చంద్రబాబుకు డబ్బులు వచ్చినట్టు గానీ, చంద్రబాబు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి డబ్బులు తీసుకున్నట్టు గానీ ఈ ప్రభుత్వం రిమాండ్ రిపోర్టులో చూపించలేకపోయింది. 2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ గారు ఉన్న సమయంలో ఇదే ప్రాజెక్టును ఆ రాష్ట్రంలోనూ అమలు చేశారు. ఇదే కంపెనీ వాళ్లు అక్కడ ఆ ప్రాజెక్టులోనూ సంతకాలు చేశారు. యువతకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నాటి చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మన రాష్ట్రంలోనూ తీసుకువచ్చింది.

ఈ ప్రాజెక్టును అధ్యయనం చేసింది ప్రేమచంద్రారెడ్డి... ఆనాడు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది అజేయ కల్లం. ఆ ఇద్దరూ కూడా ఇవాళ ఈ ప్రభుత్వంలో సలహాదారులుగా ఉన్నారు. కానీ వాళ్లపై ఈ ప్రభుత్వం ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు... ఎందుకు?

2021 డిసెంబరులో ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. 36 మంది ఆరోపణలు ఎదుర్కొంటుంటే ఈ ప్రభుత్వం 30 మందిని అరెస్ట్ చేసింది. 4 దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించినా, ఈ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఒక్క చార్జిషీటు కూడా దాఖలు చేయలేకపోయింది... దీనర్థం ఒక్కటే... తప్పు జరగలేదు. ఈడీ రిపోర్టులోనూ మనీలాండరింగ్ జరగలేదు అని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని సూటిగా అడుతున్నా... చంద్రబాబుకు డబ్బులు ఎక్కడ వచ్చాయో ఇప్పుడైనా నిరూపించగలరా? పబ్లిక్ స్టేట్ మెంట్లు ఇవ్వడం కాదు... ఆధారాలతో చెప్పగలరా? షెల్ కంపెనీలు అని చెబుతున్నారు కదా... వాటి బినామీల పేర్లు బయటపెట్టగలరా? ఇవాళ ప్రతిపక్ష నేతపై దొంగ కేసు పెట్టి జైలుకు పంపించి, మంత్రులు సంబరాలు చేసుకునే పరిస్థితికి వచ్చారంటే ఎంత కక్షతో ఈ కేసు పెట్టారో ప్రజలు గమనించాలి. సీఐడీ అనేది రాష్ట్రంలో కక్ష సాధింపు డిపార్ట్ మెంట్ గా మారిపోయింది" అంటూ లోకేశ్ ధ్వజమెత్తారు. ఇక, ఈ కుట్ర వెనుక రాష్ట్ర ప్రభుత్వం ఉన్న విషయం తమకు తెలుసని, కేంద్రం కూడా ఉందో లేదో బీజేపీ మిత్రులనే అడగాలని లోకేశ్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# స్కిల్ నుంచి సంక్రాంతి బెల్లం వరకూ అంతా స్కామే

-మొదటి పేజి తరువాయి

అవసరసం ఏ మాత్రం లేదన్నారు మాజీ మంత్రి కురసాల కన్నబాబు. కాకినాడలో మీడియా సమావేశం నిర్వహించిన కన్నబాబు మాట్లాడుతూ.. చాలా నీతిమంతుడినని తనకు తానే భుజకీర్తులు తగిలించుకుని మీడియా బలంతో పేట్రేగిపోయే చంద్రబాబు పాపం పండి రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లారన్నారు. సహజ న్యాయం అంటూ ఒకటి ఉంటుందని అహంకారంతో విర్రవీగిపోతుంటే దాన్ని ఎప్పటికప్పుడు సరిచేసే వ్యవస్థలూ ఉంటాయని అన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీగా అవినీతి జరిగిందని అధికారాన్నిఅడ్డం పెట్టుకుని సొంత మనుషులకు ఏ విధంగా దోచిపెట్టారో అర్థమౌతుందన్నారు. ఈ స్కిల్ స్కామ్‌ను మొదట వెలుగులోకి తీసుకొచ్చింది కేంద్ర సంస్థలని గుర్తుచేశారు.

## ప్రత్యేక రాజ్యాంగం ఉంటుందా?

చంద్రబాబును జైల్లో పెట్టకుండా, ఇంట్లో పెట్టి హౌస్ అరెస్టు చేస్తే కావాల్సిన వారితో మాట్లాడుకుంటూ ఉంటారట.. సపర్యలు అన్నీ అక్కడే చేయాలంట. మరి, దాన్ని అరెస్టు అంటారా? చంద్రబాబుకు వర్తించేది మిగతావారికి వర్తించదా? చంద్రబాబుకేమన్నా ప్రత్యేక రాజ్యాంగం ఉందా? అని ప్రశ్నించారు. సాక్ష్యాధారాలతో సహా పట్టుబడిన తర్వాత కూడా ఆయన జిత్తులు చూస్తే ఎంత పెద్ద మ్యానిపులేటరో అర్థం చేసుకోవచ్చు.

## పెద్ద మ్యానిపులేటర్..

రాష్ట్ర బీజేపీకి అధ్యక్షురాలైన సొంత వదిన గారు పురంధేశ్వరి చంద్రబాబు అరెస్టు అక్రమం అంటారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాసిన పుస్తకాల్లో చంద్రబాబు నిర్వాకాలు చాలా ఉన్నాయి. చంద్రబాబు అరెస్టు చూసి జనసేన అధినేత మధన పడిపోతున్నాడు. ఇక కమ్యూనిస్టులైతే చంద్రబాబుకు ఆప్తుల్లా వ్యవహరిస్తూ ఉంటారు. అదేంటో ఆయనపై మమకారాన్ని చూపకుండా ఉండలేరు. ఇంతకాలం చంద్రబాబు స్కిల్ మేనేజ్‌మెంట్ ఎలా ఉంటుందో అందరం చూశాం. బ్యాక్‌డోర్‌లో వ్యవస్థలను మేనేజ్ చేయటంలో చంద్రబాబును కొట్టేవాడు రాష్ట్రంలోనే లేడు. ఓటుకు నోటు కేసులోనే ఆయనను ఎప్పుడో అరెస్టు చేసి ఉండాలన్నారు. .

## గాల్లో విభూది సృష్టించినట్లే..

రాష్ట్రంలో చూస్తే ఎక్కడా స్కిల్ లేదు.. ఒక ఇన్‌స్టిట్యూట్ లేదు. చూస్తుండగానే మాయ చేసి రూ. 371 కోట్లు లాగేశారు. సీమెన్స్ సంస్థ రూ.3500 కోట్లతో వచ్చిందని 10% రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలని కాగితాలపై చూపించారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే దోపిడీ మొదలుపెట్టారు. దీనిపై చాలా విమర్శలు వచ్చాయి. ఏం జరగలేదన్నట్లు ఎప్పటికప్పుడు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారు. ఇవాళ కూడా అయాన్ అదే తీరులో వ్యవహరించారు. గాల్లో విభూది సృష్టించినట్లు రూ.371 కోట్లు కొట్టేశారు. మొదటగా ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంను జీఎస్టీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు వెలికితీశాయి. సీఐడీ కూడా దర్యాప్తు చేసి ఏడుగురిని అరెస్టు చేసింది.

## పాపం పండింది..

ఎల్లో మీడియా బలాన్ని చూసుకుని చంద్రబాబు- తనను ఎవ్వరూ ఏమీ పీకలేరని అనేవారు. నిన్నటి తీర్పుతో చట్టం చంద్రబాబు చుట్టం కాదని తేలిపోయింది. తప్పుచేస్తే ఒకరోజు కాకపోయినా మరో రోజు పాపం పండుతుందని నిన్న అర్థమైంది. 15 రోజులుగా లోకేశ్, చంద్రబాబు వాడుతున్న భాషతో వారు ఎంత ఫ్రస్టేషన్‌తో ఉన్నారో అర్థమౌతోంది. ఎవ్వరూ ఏమీ పీకలేరని అంటారు. మీ నాన్నే ఏమీ చేయలేదు. నువ్వు ఏమి చేస్తావని పదే పదే అన్నారు. అన్ని మాటలు మాట్లాడతారు కానీ ఎక్కడా అవినీతి జరగలేదని మాత్రం చెప్పరు.



## మరో వకీల్ సాబ్..

నిన్న ఢిల్లీ నుంచి సిద్ధార్థ లూథ్రాను తీసుకువచ్చారు. ఆయన కోర్టులో వచ్చి నిలబడితే చాలు క్లయింట్ గెలుస్తారని ప్రచారం. సినిమాల్లోనూ లేనంత సీన్ కోర్టులో క్రియేట్ చేశారు. ఇంతమంది వకీల్‌లకు తోడు.. ఇంకో వకీల్‌సాబ్ వచ్చి రోడ్డు మీద పడుకున్నారు. ఎంతమంది వకీల్‌సాబ్‌లు వచ్చినా చివరకు న్యాయమే గెలిచిందని బాబును రిమాండ్ నుంచి ఎవ్వరూ తప్పించలేకపోయారన్నారు. ఎంతసేపూ టెక్నికల్‌గా మాట్లాడతారు తప్ప అవినీతి చేయలేదన్న మాట మాత్రం ఎవ్వరూ అనరు.

## ప్రతిదీ స్కామే..

చంద్రబాబు స్కాంల లిస్టు చూస్తే.. స్కిల్ డెవలప్‌మెంట్, రాజధాని భూములు, ఇన్నర్ రింగ్ రోడ్డు, సెక్రటేరియట్ నిర్మాణాల ద్వారా షెల్ కంపెనీలకు రూ.118 కోట్లపై ఐటీ నోటీసులు, ఏపీ ఫైబర్ గ్రిడ్, రూ.150 కోట్ల ఈఎస్ఐ కుంభకోణం జరిగాయి. ఇలా టీడీపీ హయాంలో అవినీతి ఆరోపణలపై కేబినెట్ సబ్ కమిటీని వేశారు సీఎం జగన్ గారు. అందులో నేను కూడా ఒక సభ్యుడిని. చంద్రన్న సంక్రాంతి కానుకలోనూ బెల్లం స్కాం చేశారు. అందులో అనకాపల్లి వ్యాపారులు, రైతులు పాల్గొనకుండా నిబంధనలు పెట్టారు. వేరే రాష్ట్రాల నుంచి బెల్లం కొనుగోలు చేశారు. టెండర్లు లేకుండా హెరిటేజ్ నుంచి నెయ్యి కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేసవి కాలంలో మజ్జిగ కూడా హెరిటేజ్ నుంచి కోట్లలో కొనుగోలు చేయమని జీఓ ఇచ్చారు. ఏ ఒక్కటైనా వదిలారా? ముట్టుకుంటే అవినీతి. మీ స్కాంలు.. స్కీంలు ఎవరికీ తెలియని బాగోతాలు అనుకుంటున్నారా? టీడీపీ నాయకులు అర్థం చేసుకుంటే మంచిది.

## ఎలివేషన్స్ తగ్గిస్తే మంచిది..

ఎల్లో మీడియాలో చంద్రబాబును అన్నాహజారేకి బ్రదర్‌లా చూపిస్తారు. దేశంలో గొప్ప ప్రతిభావంతమైన నాయకుల్లో ఒకడిగా రాస్తారు. చంద్రబాబుకే అన్యాయం జరిగినట్లు రాస్తారు. చంద్రబాబును ఓ హీరోగా. ఆయన కొడుకు ఎదిగొస్తున్న హీరోగా. మా పార్టీని, మా నాయకుడిని విలన్‌లా చూపిస్తారు. నువ్వు అక్రమాలకూ పాల్పడ్డావు అంటే ఒప్పుకోరు. ఎదుటివాడే దొంగ అన్నట్లు విమర్శలు చేస్తారు.

## పవన్ కళ్యాణ్ ఎప్పుడూ భ్రమల్లోనే..

మిగతావారి సంగతెలా ఉన్నా చంద్రబాబు కోసం పవన్ మాత్రం బాగా బాధపడ్డాడు. రోడ్ల మీద పడుకున్న ఫొటోలూ చూశాం. ఈ సందర్భంగా టీడీపీ, జనసేనలు బలపడ్డాయని పవన్ అన్నట్లు ఈనాడులో రాశారు. కోనసీమ వారాహి యాత్రలో ఏదో దుర్ఘటన చేయాలని కుట్ర పన్నారని పవన్ విమర్శిస్తారు. అసలు సినిమాల మాదిరిగా బయట కూడా పవన్ భ్రమలో బతుకుతున్నారు. ప్రభుత్వం మారగానే జగన్ గారిని అంతర్జాతీయ కోర్టుల చుట్టూ తిప్పిస్తామని పవన్ చెబుతున్నారు. ఇన్నాళ్లు రాష్ట్రం, కేంద్రం అనేవారు.. ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయం అంటున్నాడు. జాతీయమో, అంతర్జాతీయమో చంద్రబాబుకు ఉన్న ఖ్యాతి భవిష్యత్తులో తెలుస్తుంది. చంద్రబాబుకు రిమాండ్ నెంబర్ ఖైదీగా 7691 నెంబర్ ఇచ్చారట.

## అడ్డంగా దొరికిపోయి..

గతంలో కూడా చంద్రబాబుపై ఎన్నో కేసులు నమోదైనా మ్యానిప్యులేట్ చేస్తుకుంటూ కోర్టుల నుంచి స్టేలు తెచ్చుకుంటూ, ఏ కేసులోనూ దర్యాప్తు జరగకుండా చూసుకుంటున్న చంద్రబాబు, ఇప్పుడు అడ్డంగా దొరికిపోవడంతో అక్రమ అరెస్టు.. రాజకీయ కక్ష అని ఎల్లో మీడియా గగ్గోలు పెడుతోంది. చంద్రబాబును ప్రేమిస్తున్న వారి బాధ వర్ణణాతీతం. అచ్చెన్నాయుడు ఫోన్‌లో కార్యకర్తలను రోడ్ల మీదకు రమ్మని బ్రతిమిలాడుకుంటున్నాడు. ఎందుకంటే, టీడీపీ వాళ్లు కూడా చంద్రబాబు నొక్కేసి ఉంటాడనే నమ్ముతున్నారు.

## అవినీతితో సానుభూతి రాదు..

ఈ అవినీతి దెబ్బతో చంద్రబాబుకు సానుభూతిగానీ, విజయంగానీ దక్కదు. 2004-05 ముందు అలిపిరి ఘటన జరిగినా ఎలాంటి విజయం దక్కిందో చూశాం. గతంలో సోషల్ మీడియా లేనప్పుడు ఆ మీడియా చెప్పిందే నమ్మాల్సిన పరిస్థితి ఉండేది. ఇవాళ ప్రజలకు వాస్తవాలు అర్థమౌతున్నాయి. ఎన్ని కుంభకోణాలు.. అవినీతి మేత పెట్టుకుని అబద్ధాలు చెప్పుకుంటూ గ్యారెంటీ ఇస్తానంటూ చంద్రబాబు రోడ్డు మీదకు రావటానికి ఎంత ధైర్యం ఉండాలి.

## జగన్ గారిది జన బలం..

సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి పథకాన్ని దేశంలోనే ఒక మోడల్‌గా అందిస్తుంటే అది టీడీపీ వాళ్లకు, ఎల్లో మీడియాకు కనిపించదు. లోకేశ్ పాదయాత్ర చూస్తే అంతా ఫాస్ట్ ఫార్వార్డ్‌లోనే జరుగుతోంది తెల్లవారే సరికి జిల్లాలు మారిపోతున్నాడు. ఎంత ఫిట్నెస్ ఉంటే మాత్రం అంతంత దూరం ఎలా నడుస్తున్నాడో ఎవరికీ అర్థం కావట్లేదు. కవర్ చేసే మీడియా బలం, ధనబలం ఉంది. అన్ని పార్టీల చెవులు కొరికే నాయకులు ఉన్నారనే ధైర్యం. వీరంతా ఒక ఎత్తు అయితే.. జగన్ గారు ఒక్కరే మరో ఎత్తు. జగన్ గారి వైపు జనం ఉంటే.. చంద్రబాబు వైపు ఎల్లో మీడియా, దుష్ట చతుష్టయం మాత్రమే ఉందని జగన్ గారు ఏదైనా చేయాలని పట్టుపడితే ఆయన సంకల్పమే ఆయనకు బలమవుతుందన్నారు.

## వాటి గురించి వారే చెప్పాలి..

ఇది యుద్ధమని అంటారు పవన్ కళ్యాణ్. నిజానికిది పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమని జగన్ గారు ఎప్పుడో చెప్పారు. మీ కుట్రలు ఎదుర్కోవటానికి మేము సిద్ధంగానే ఉన్నామని ప్రజల మా పక్షాన ఉన్నారన్నారు. అంతర్జాతీయ కోర్టుల చుట్టూ తిప్పుతామంటున్నారు. సీఎం పిల్లల చదువుల కోసం లండన్ వెళ్తే.. లోకేశ్, భజన బృందాలు స్పెషల్ ఫ్లైట్ అని పచ్చిగా మాట్లాడుతున్నారు. నిన్న ఒక్కరోజే నాలుగైదు స్పెషల్ జెట్‌లు టీడీపీ వారే వాడారు. లాయర్‌కు ఒకటి, ఆయన పార్టీ మద్దతు ఇచ్చే నాయకుడికి ఒకటి, కుటుంబ సభ్యులకు ఒకటి, పైన వాళ్లకి, కింద వాళ్లకి ఒకటి మొత్తంగా ఐదో, ఆరో ఫ్లైట్‌లు వాడారు. ఈ డబ్బులు ఏ స్కిల్ వాడితే టీడీపీకి వచ్చాయో వారే చెప్పాలన్నారు.

## పక్కా సాక్ష్యాధారాలున్నాయి..

ప్రభుత్వం అనుకుంటే ఎవ్వరినీ జైలుకు పంపలేదు. సాక్ష్యాధారాలు చూసి తప్పు జరిగిందని కోర్టు నమ్మింది కాబట్టే చంద్రబాబును రిమాండ్‌కు పంపింది. రాజకీయ కక్షతో సీఎం జగన్ గారు చంద్రబాబును జైలుకు పంపినట్లు ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది. ఢిల్లీ నుంచి రాష్ట్రంలోని న్యాయ నిపుణులంతా చంద్రబాబు పక్షాన వాదించారు. అయినా స్కిల్‌లో తప్పు జరిగిందని సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాత కోర్టు రిమాండ్ విధించింది. ఇప్పటికైనా రాజకీయ వైరంగా ప్రచారం చేయటం మానుకోవాలని అన్నారు.

## హాట్ టాపిక్‌గా మారిన రాష్ట్ర రాజకీయాలు.

-మొదటి పేజి తరువాయి

విశ్వసనీయ వర్గాల సమాచారం. జమిలీఎన్నికలు ప్రధాన ధ్యేయంగా ఈ నెల 18వ తేదీ నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్రం పలు కీలక బిల్లులు తీసుకురానుంది. అందులో జమిలి, మహిళా బిల్లు, యూసీసీ బిల్లులు పార్లమెంట్ లో ప్రతిపాదిస్తారని పేర్కొంటున్నారు. ఈ బిల్లుల ఆమోద సమయంలో ఎన్డీఏ పక్షాలతో పాటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, బీజేడీ వంటి పార్టీల మద్దతు కీలకంగా మారుతున్నా యనడంలో సందేహం లేదు. ఈ సమయంలోనే లోక్ సభకు జనవరిలోనే ఎన్నికలు జరిగే అవకాశం పైనా చర్చ సాగే అవకాశం లేకపోలేదు. లోక్ సభతో పాటుగానే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రాష్ట్ర అంశాలతో పాటుగా కేంద్రంలో పరిణామాలపైన స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలనేది జగన్ ఆలోచన. కేంద్రంలో ఆలోచనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ జరిగే అవకాశం ఉంది. ఆపరేషన్ అపోజిషన్ ఇక, ఏపీలో ఎన్నికల వేళ టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి వెళ్లాలనేది చంద్రబాబు, పవన్ ఆలోచన. తాజా పరిణామాలతో లెక్కలు మారుతున్నాయి. పొత్తులపైన బీజేపీకి సంకేతాలు ఇచ్చినా, ఇప్పటి వరకు స్పష్టత లేదు. ఇదే సమయంలో బీజేపీతో పొత్తు కొనసాగిస్తున్న పవన్ తాజాగా చంద్రబాబుకు తన మద్దతు ఉంటుందని ప్రకటించారు. టీడీపీ బంద్ లో జనసైనికులు పాల్గొంటున్నారు. బీజేపీ ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోంది. తాజా పరిణామాలతో చంద్రబాబుకు సానుభూతి అంశాలు కలిసి వస్తాయనే అభిప్రాయాల వేళ సీఎం జగన్ తన కార్యాచరణ వేగవంతం చేస్తున్నారు. అటు ఢిల్లీ నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన అంశాలపైన ఒత్తిడి పెంచుతూ రాజకీయంగా ఏపీలో ఎన్నికల వేళ ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా ద్విముఖ వ్యూహంతో జగన్ ముందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## మూడోసారి ఆదిత్య-ఎల్1 కక్ష్య పెంపు.

**అమరావతి, సెప్టెంబర్ 11,( జన సూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి) :-** సూర్యునిపై పరిశోధనలకు ఇస్రో ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 ఉపగ్రహ మూడో విన్యాసాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా నిర్వహించారు. దీని ద్వారా ఉపగ్రహాన్ని 296 కి.మీ. %ఇ% 71767 కి.మీ. కక్ష్యలో ప్రవేశపెట్టారు. మొత్తం అయిదు సార్లు కక్ష్య పెంచిన తర్వాత ఉపగ్రహం ఎల్ -1 పాయింట్ వద్దకు ప్రయాణించనుంది. కక్ష్య పెంపు ప్రక్రియను బెంగళూరులోని ఇస్ట్రాక్ నుంచి విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో పేర్కొంది. మారిషస్, బెంగళూరు, ఎస్‌డీఎస్‌సీ షార్, పోర్ట్ బ్లెయిర్‌లోని ఇస్రో గ్రౌండ్ స్టేషన్లు ఈ ఆపరేషన్ సమయంలో ఉపగ్రహాన్ని ట్రాక్ చేశాయి. తదుపరి కక్ష్య పెంపును ఈ నెల 15న చేపట్టనున్నారు.

## భారత్లో పవన విద్యుదుత్పత్తిలో ప్రథమ స్థానంలో గుజరాత్ .

చెన్నైలో అక్టోబర్లో పవన సదస్సు.



**అమరావతి ,సెప్టెంబర్ 11 ,(జన సూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-** భారతదేశంలో పవన విద్యుదుత్పత్తిలో గుజరాత్ రాష్ట్రం ఈ ఏడాది ప్రథమ స్థానంలో నిలిచింది .ఇండియన్ విండ్ టర్బైన్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం పవన విద్యుదుత్పత్తిలో గుజరాత్ దేశంలోనే ముందంజలో ఉంది. ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తమిళనాడు ఈసారి రెండోస్థానంలోకి వెళ్లింది. గుజరాత్ 11018.92 మెగావాట్ల పవన విద్యుత్తు సామర్థ్యాన్ని కలిగి ఉండగా తమిళనాడు 10198.02 మెగావాట్ల సామర్థ్యంతో ఉంది. ఈసారి కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ ఇచ్చిన 2022-23 అవార్డును గుజరాత్ దక్కించుకుంది. తమిళనాడు 2030కి రాష్ట్రాన్ని కర్బన ఉద్గారాలు లేని రాష్ట్రంగా ప్రకటించాలని లక్ష్యంగా పనిచేస్తుంది. 5 వేల మెగావాట్ల పవన విద్యుదుత్పత్తి చేసేందుకు కేంద్రం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. భవిష్యత్తులో బొగ్గు కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున పవన విద్యుత్ పై కేంద్ర ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరిస్తోంది.

అక్టోబరులో భారీ సదస్సు. ప్రత్యేకించి పవన విద్యుత్తుపై చెన్నైలో 'విండెర్జీ ఇండియా 2023' పేరుతో భారీ సదస్సును నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్టోబరు 4-6 తేదీల మధ్య సదస్సు జరిగేలా తమిళనాడు ప్రభుత్వంతో సమీక్ష నిర్వహిస్తున్నారు.

## 'స్కిల్' కేసు గోరంతే.. బయటపడాల్సింది కొండంత: ఆదిమూలపు సురేశ్

**అమరావతి, టిడ్కో ఇళ్ల నిర్మాణంలో స్కామ్ లపై విచారణ**

**అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరిక**

**జగన్ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని వెల్లడి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ చీఫ్ చంద్రబాబు అరెస్టుపై మంత్రి ఆదిమూలపు సురేశ్ తాజాగా స్పందించారు. ఇప్పుడు చూస్తున్నది గోరంతేనని ఇంకా బయటపడాల్సింది కొండంత ఉందని చెప్పారు. ఈమేరకు సోమవారం ఉదయం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్ స్కాం కేసు చిన్నదేనని చెప్పారు. అమరావతి, టిడ్కో ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి త్వరలో బయటకు వస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్కాంలలో చంద్రబాబు ఉన్నా.. ఆయన కొడుకు ఉన్నా.. ఇంకెవరు ఉన్నా సరే శిక్ష అనుభవించక తప్పదన్నారు. జగన్ సర్కారు రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. చంద్రబాబు అరెస్టు విషయంలో టీడీపీ నేతలు ఆరోపిస్తున్నట్లు రాజకీయ కోణం ఏమీ లేదని మంత్రి ఆదిమూలపు సురేశ్ వివరించారు.

# బంద్ సక్సెస్

-మొదటి పేజి తరువాయి

కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్ కు, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ సోమవారం చేపట్టిన బంద్ నేపథ్యంలో తెలుగుదేశం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా నిరసనలు కొనసాగాయి. టీడీపీ ముఖ్య నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేసినప్పటికీ క్యాడర్ బంద్ లో పాల్గొన్నారు. టీడీపీ నిరసనలను అణిచివేసేందుకు, బంద్‌ను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్నే వాడుకొని ఎక్కడికక్కడ ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ తెలుగుదేశం శ్రేణులు భయపడకుండా రోడ్డెక్కారు చాలా ప్రాంతాల్లో పోలీసులు ముఖ్యమైన నాయకుల్ని హౌస్ అరెస్టులు చేశారు పోలీసులు నిర్బంధించినప్పటికీ నాయకులు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రోడ్లపై వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తూ షాపులను బస్సులను తిరగకుండా బంద్ చేయించారు రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు అయినప్పటికీ తెలుగుదేశం శ్రేణులు భారీగా భయపడకుండా బయటికి వచ్చి బందులో పాల్గొన్నారు

## ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ,బిమాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి.





**మదనపల్లి సెప్టెంబర్ 11 (జనసూర్య (శ్రీ) :** రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉన్న నేతగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎదగడం ఖాయమని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి కొనియాడారు. సోమవారం మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు తిప్పారెడ్డి సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వెలుగు పాఠశాల ,వృద్ధాశ్రమంలో వైఎస్ఆర్సిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు భువనేశ్వరి సత్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనాధ పిల్లలు ,వృద్ధమహిళల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పారెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రెండు పర్యాయాలు రాజంపేట ఎంపీగా ఘన విజయం సాధించారని చెప్పారు. ఎంపీగా రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. మరెన్నో ఉన్నత పదవులు పొంది, ఇలాంటి జన్మదిన వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిమ్మనపల్లి మండలంలో జరిగిన మిథున్ రెడ్డి జన్మదిన వేడుకల్లో తిప్పారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు సదాశివరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, యర్రయ్య,సాయి శేఖర్ రెడ్డి, సురేంద్ర, మస్తాన్ రెడ్డి, నల్లచెరువు భాష, కోటూరి ఈశ్వర్, కొండ నగేష్, శంకర, శ్రీరాముల రెడ్డి, సిద్దేశ్వర నాయుడు, నూర్, శ్రీనివాసులు, ప్రదీప్,నాగరాజా ,శ్రీనాథ్ రెడ్డి, రెహమాన్, మునిరత్నం, రమణ, పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపులా ఉంది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపులా ఉందన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరు సరికాదన్నారు. టీడీపీ హయాంలో ఏదైనా తప్పు జరిగితే మాట్లాడాలని, పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు. కానీ కక్షపూరితంగా ప్రవర్తించడం సరికాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రెండు రోజుల క్రితం చంద్రబాబును అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## ఈ వయస్సులో అరాచకంగా అరెస్ట్

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ దారుణమని, తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు. ఆయన రాజమండ్రి కేంద్రకారాగారం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏడుపదులు దాటిన వయస్సులో చంద్రబాబును అక్రమ కేసులతో జైలుకు పంపించడం సరికాదన్నారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిని హింసించి, వేధించడం ఏమిటన్నారు. ఓ మానసిక రోగి సంతృప్తి కోసం కొన్ని వ్యవస్థలు ఎలా పని చేస్తున్నాయో ఈ వ్యవహారం స్పష్టం చేసిందన్నారు. అధికారుల తీరును హర్షకుమార్ తప్పుబట్టారు. అరెస్ట్ చేసిన తీరు బాధాకరమన్నారు. అరాచకంగా ఆయనను తీసుకెళ్లారని, నంద్యాలలో అరెస్ట్ చేసి, విజయవాడలో రోజంతా విచారించి, ఆ తర్వాత రాజమండ్రి తీసుకెళ్లారన్నా రు. ఆయనకు దాదాపు అరవై గంటలు నిద్రలేకుండా చేశారని, ఇది చాలా బాధించిందన్నారు. వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేయలేదని, కాబట్టి బీజేపీ, వైసీపీ ఒక్కటేనని తెలుసుకోవాలని హితవు పలికారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనకు అండగా ఉంటామని చెప్పారు.

## ఎంపీ అవినాశ్‌రెడ్డి

## బెయిల్ రద్దు పిటిషన్ 3 వారాలకు వాయిదా

**న్యూఢిల్లీ:** కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరి గింది. పిటిషనర్ సునీతారెడ్డి తరపు న వాదనలు వినిపిస్తున్న న్యాయవాది సిద్ధార్ద్ లూథ్రా ఏపీలో చంద్రబాబు కేసుతో బిజీగా ఉండటంతో అందుబాటులో లేకుండా పోయారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపిన సునీతారెడ్డి.. కేసు విచారణ వాయిదా వేయాలని కోరారు. పిటిషనర్ సునీత విజ్ఞప్తి మేరకు మూడు వారాలకు వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది. కాగా వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ సునీతారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

## ధైర్యం కోల్పోవద్దు

## నారా లోకేశ్ కు సీపీఐ రామకృష్ణ ఫోన్

టీడీపీ అధినేత చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వంపై ఆ పార్టీ శ్రేణులతో పాటు విపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రానికి ఇదొక దుర్దినమని, చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమని మండిపడుతున్నాయి. మరోవైపు టీడీపీ యువనేత నారా లోకేశ్ కు సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ ఫోన్ చేశారు. చంద్రబాబు పట్ల సీఐడీ వ్యవహరించిన తీరు దుర్మార్గమని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ధైర్యాన్ని కోల్పోవద్దని, మనోధైర్యంతో ఉండాలని ధైర్యం చెప్పారు. చంద్రబాబు విషయంలో సీపీఐ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. విపక్ష నేతలపై పోలీసులు దుందుడుకు వైఖరిపై విజయవాడలో రేపు అఖిలపక్షాలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

## చంద్రబాబు జైలుకు వెళ్లిన ఆనందం..

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద లక్ష్మీపార్వతి నివాళి

**74వ ఏట ఎన్టీఆర్ ను చంద్రబాబు అవమానించారన్న లక్ష్మీపార్వతి**

**అదే 74వ ఏట చంద్రబాబు క్షోభను అనుభవిస్తున్నారని ఎద్దేవా**

**ఇన్నేళ్లు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వచ్చారని విమర్శ**

టీడీపీ అధినేత చంద్రబాబు జైలుకు వెళ్లడంలో వైసీపీ నాయకురాలు లక్ష్మీపార్వతి చాలా సంతోషంగా ఉన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆమె నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు అవినీతిపరుడనే విషయం ఏసీబీ కోర్టు తీర్పుతో ప్రజలందరికీ తెలిసిందని చెప్పారు. 74వ ఏట ఎన్టీఆర్ ను ఘోరంగా అవమానించిన చంద్రబాబు.. చాలా విచిత్రంగా ఆయన 74వ ఏట క్షోభను అనుభవించాల్సి వచ్చిందని అన్నారు. ఇన్నేళ్లు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వచ్చిన చంద్రబాబు... ఇప్పుడు శిక్షను అనుభవిస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ ను హింసించిన పాపం ఇప్పుడు పండిందని అన్నారు. మరోవైపు, ఇటీవల ఎన్టీఆర్ స్మారక నాణేన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులందరూ వెళ్లారు. తాను ఎన్టీఆర్ భార్య అని, తనను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని రాష్ట్రపతికి లక్ష్మీపార్వతి లేఖ రాశారు. అయినప్పటికీ రాష్ట్రపతి భవన్ నుంచి ఆమెకు ఎలాంటి స్పందన రాలేదు.

# గ్రీవెన్స్ లను గడువులోపు పరిష్కరించాలి

**జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలిలి**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం, సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ ) :** లిజగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రీవెన్స్ లను నాణ్యతగా గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీఓ మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 178 అర్జీలను స్వీకరించడం జరిగింది

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను గడువు తీరకముందే పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ బియాండ్ ఎస్ఎల్ఏలోకి రాకుండా చూసుకోవాలన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని, అర్జీదారులతో మాట్లాడి సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. పెండింగ్ ఉన్న అర్జీలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ రీఓపెన్ కాకుండా చూసుకోవాలని, 24- 48 గంటల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ ఎలా పరిష్కరించాలి, ఎండార్స్మెంట్ ఏ విధంగా ఇవ్వాలి, తదితర అంశాలపై సోమ, మంగళవారాల్లో డివిజన్ వారిగా శిక్షణ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, పిఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇషాన్ బాషా, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఎల్డిఎం సత్యరాజ్, డీపీఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుపై మదనపల్లిలో జనసేన పార్టీ ధర్నా,రాస్తారోకో





**రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు..**

**అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లిన సిఐ, పోలీస్‌లు**

**మదనపల్లి సెప్టెంబర్ 11 (జనసూర్య (శ్రీ):** టీడీపీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ జనసేన పార్టీ పిలుపుమేరకు మదనపల్లిలో ఆ పార్టీ ముఖ్య నాయకులు గంగారపు రాందాస్ చౌదరి చేపట్టిన బందును పోలీసులు భగ్నం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు టీడీపీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. మదనపల్లి పట్టణం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ లో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో రోడ్డు మీద బైటయించి నిరసన తెలియజేశారు. అక్కడే బైఠాయించి కొద్దిసేపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం పైన నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చాలా దారుణమని మండిపడ్డారు. ఈ దారుణాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్ ఇంటికి పోవడం ఖాయమని తెలిపారు.క్లిష్ట సమయంలో టిడిపి బంద్ కు మద్దతు ఇస్తున్న జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలను అరెస్ట్ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సిఐ మహబూబ్ బాషా తరలించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు,ఐటీ విభాగ నాయకులు జగదీష్, కుమార్, నవాజ్,నారాయణ స్వామి, జనర్దన్ పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజించాలి

**పర్యావరణాన్ని పరిరక్షించాలి**

**జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**



**అనంతపురం, సెప్టెంబర్ 11 : జన సూర్య శ్రీ** వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా నిర్వహించిన జిల్లా పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం అనే కరపత్రాలను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (%ూూ%) విగ్రహాల వాడకం నిషేధించబడిందని మరియు పిఓపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయని మరియు నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన బంక మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు మరియు విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు డిపార్ట్‌మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీఓ మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఏపిపిసిబి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పివి. కిషోర్ రెడ్డి, ఏపిపిసిబి ఏఈఈ కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు చెక్ బౌన్స్ అయిన రోజా..

## నేడు వందల కోట్లు ఎలా సంపాదించింది?

**చంద్రబాబు రిమాండ్ ను సెలెబ్రేట్ చేసుకున్న రోజా**

**అరచేతి మందం మేకప్ వేసుకుని బాణసంచా కాల్చిందని అనురాధ ఎద్దేవా**

**నగరి ప్రజలు రోజా గురించి రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని వ్యాఖ్య**



టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిన తర్వాత ఏపీ మంత్రి రోజా సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సెలెబ్రేట్ చేసుకున్నారు. మరోవైపు రోజాపై టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర విమర్శలు గుప్పించారు. స్కిల్ అంటే ఏమిటో తెలియని రోజా స్కిల్ డెవలప్ మెంట్ గురించి నోటికొచ్చినట్టు మాట్టాడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ అయితే అరచేతి మందం మేకప్ వేసుకుని బాణసంచా కాలుస్తావా? అని దుయ్యబట్టారు. ఒకప్పుడు చెక్ బౌన్స్ అయిన రోజా... ఇప్పుడు వందల కోట్లకు అధిపతి ఎలా అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రోజా గురించి నగరి నియోజకవర్గం ప్రజలే రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని అన్నారు. సంబరాలు జరుపుకుంటున్న వైసీపీ దుర్మార్గులకు 144 సెక్షన్ వర్తించదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని... ఆయన మళ్లీ సీఎం కావడం ఖాయమని చెప్పారు.

# జి - 20 నిష్క్రియాత్మకం

అత్యంత ఘనమైన పలు బహుళ దేశాలతో కూడిన అంతర్జాతీయ వేదికలు, ఆర్థిక సంస్థలు అమెరికా, దాని మిత్ర దేశాల రాజకీయ వ్యూహాలతో భాగంగా ఏర్పడినవే గాని అర్థవంతమైన చర్చలకు, నిబద్ధతతో కూడిన కార్యాచరణకు పాల్పడిన అనుభవాలు లేవు. ప్రస్తుతం మన దేశంలో ఎంతో ఆర్భాటంగా జరుగుతున్న జి 20 సదస్సు సహితం అటువంటి సమావేశాలలో ఒకటిగానే భావించాలి. అగ్రరాజ్యాల నేతలకు ఆటవిడుపుగా జరిగే 'కాఫీ క్లబ్' చర్చలకు మించిన ప్రాధాన్యత వీటికి ఇవ్వడం అనవసరం. అయితే, ప్రపంచంలో మొదటి సారిగా ఇటువంటి సదస్సు జరుపుతున్నామని అభిప్రాయం కలిగించే విధంగా గతంలో మరే దేశంలో కనీవినీ ఎరుగని హడావిడి చేస్తున్నారు. రొటేషన్‌లో 18 ఏళ్ళ తర్వాత వచ్చిన అధ్యక్ష పదవిని భారత్ నాయకత్వానికి అంతర్జాతీయంగా లభించిన గుర్తింపుగా ప్రచారం చేసుకుంటున్నారు. పైగా, ప్రపంచ అజెండాను ఇప్పుడు భారత్ నిర్ణయిస్తుందని ఊహాజనిత అభిప్రాయాలను వ్యాప్తి చేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక వ్యవహారాలు, పర్యావరణ అంశాలలో సభ్య దేశాల మధ్య సహకారం కోసమే జి 20 ఏర్పడింది. అంతకు మించి రాజకీయంగా ఎటువంటి ప్రభావం చూపలేదు. దీని కన్నా జి7 రాజకీయంగా బలమైనది చెప్పవచ్చు. ఈ సదస్సుకు హాజరవుతున్న అగ్రరాజ్యాల అధినేతలు అంతర్జాతీయ సహాయాన్ని గణనీయంగా పెంచే విషయంలో గాని, అత్యవసరంగా అవసరమైన వాతావరణ న్యాయం అందించడంలో సహాయం చేసే విషయంలో గాని ఎటువంటి స్పష్టమైన భరోసాలు ఇచ్చేందుకు సిద్ధపడటం లేదు. ముఖ్యంగా, మానవ హక్కుల పరిరక్షణలో విపత్కర వైఫల్యాన్ని నివారించడానికి హాని కలిగించే దేశాలకు రుణ ఉపశమనాన్ని అందించడంలో సహితం ముందుకు రావడం లేదు. వాతావరణ సమస్యల పరిష్కారానికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడంలో ఇదివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అగ్రరాజ్యాలు విఫలం అవుతున్నాయి. తామిచ్చిన హామీలను ముందుగా వారు నిరవేర్చాలని ఈ సందర్భంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కోరింది. తాము అమలులో విఫలమైనా గతంలో ఇచ్చిన వాతావరణ, ఆర్థిక ప్రతిజ్ఞలను గౌరవించాలని విజ్ఞప్తి చేసింది. రుణ సంక్షోభం, మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనలో పొందుపరచిన తగిన ఆహారం, దుస్తులు, గృహ వసతి వంటి ప్రజల హక్కులను హరిస్తుంది. వాతావరణ సంక్షోభం పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, స్థిరమైన పర్యావరణ హక్కుకు తీవ్ర ముప్పును కలిగిస్తుంది. ప్రపంచం కత్తిమీద సాము చేస్తున్నప్పుడు జి20 సదస్సు జరుగుతుంది. వాతావరణ సంక్షోభం ప్రజలకు విపరీతమైన హానిని కలిగిస్తుంది, అదే సమయంలో అనేక వాతావరణ ప్రమాదాలకు గురవుతున్న దేశాలు రుణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కోట్లాది ప్రజల మానవ హక్కులకు ముప్పు వాటిల్లుతోంది. నిష్క్రియాత్మక వ్యయం విపత్తుగా ఉంటుంది అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రధాన ఆహారాల ధరలు పెరగడం, ఆర్థిక విపత్తులు, వాతావరణ సంక్షోభం అసమానమైన సవాళ్లను కలిగిస్తాయి. ఈ ప్రపంచ బెదిరింపులను సృష్టించడానికి పెద్దగా చేయని వాటితో సహా అనేక దేశాలు ఎదుర్కొనేందుకు సన్నద్ధం కాలేదు. కరోనా మహమ్మారి నుండి అప్పుల బాధలో ఉన్న తక్కువ ఆదాయ దేశాల సంఖ్య 42కి పెరిగింది. ఇది ప్రజల హక్కులను కాపాడే వారి సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తుంది. ప్రత్యేకించి చాలా మంది పునరావృత వాతావరణ షాక్‌లను ఎదుర్కొంటున్నారు' అంటూ ఆయన వివరించారు.జి20 ఈ సంక్షోభాల పరిమాణాన్ని, ఆవశ్యకతను గుర్తించి, వాతావరణ ముప్పు, రుణ విపత్తులు పెరగకుండా ఆపడానికి వేగంగా చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం అని ఆమ్నెస్టీ స్పష్టం చేసింది. 1999లో జి20 సమావేశం ప్రారంభం కావడానికి ముందు రోజుకి 2.15 అమెరికా డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న అత్యంత పేదరికంలో ఉన్న వారి సంఖ్య 2021లో మొదటిసారిగా పెరిగింది. తక్కువ ఆదాయ దేశాలు తమ మొత్తం జాతీయ నిష్పత్తిలో రుణాన్ని అందించడానికి గత 30 సంవత్సరాలలో ఎప్పుడూ చేయనంత ఎక్కువగా ఖర్చు చేస్తున్నాయి. 2015లో అంగీకరించిన ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన 2030 నాటికి తీవ్ర పేదరికాన్ని నిర్మూలించే లక్షానికి దాదాపుగా దూరం అవుతున్నాము. అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకులతో సహా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలతో సన్నిహితంగా పని చేసే జి 20 రుణ ఉపశమన ప్రక్రియలను చేపట్టి న్యాయమైన, పటిష్టమైన, బహుళ సంక్షోభాలను ఎదుర్కొంటున్న దేశాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి తగినంత వేగంగా ఉండేలా చూసుకోవడం ద్వారా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను మార్చడానికి సహాయ పడగలగాలి. అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఇతర బహుపాక్షిక రుణదాతల నేతృత్వంలోని రుణ ఒప్పందాలు చాలా తరచుగా షరతులతో ఉంటాయి. ఇటువంటి షరతులు పేదలు, బలహీనులపై మరింత అదనపు భారాన్ని మోపే విధంగా ఉంటున్నాయి. భారమైన రుణ చక్రాల నుండి బయటపడటానికి సహాయపడే అవసరమైన మానవ హక్కుల ఫ్రేమ్ వర్క్ లేకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. జి20 రుణగ్రహీత దేశాలు, ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలు, అలాగే రుణదాతల ప్రయోజనాలను సూచించే మరింత కలుపుకొని ఉన్న వ్యవస్థకు మారడం ద్వారా ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం తీవ్రమైన సంస్కరణలకు మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సంస్కరణ వాతావరణ షాక్‌ల వినాశనానికి అనుగుణంగా అవి ఉండాలి. శీతోష్ణస్థితి మార్పుల వల్ల జరిగే తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే దేశాలు మరింత అప్పుల్లో కూరుకుపోవడం సరికాదు. అన్ని శిలాజ ఇంధనాలను త్వరితగతిన తొలగించడానికి అంగీకరించడం ద్వారా, సమ్మేళన వాతావరణ విపత్తులను నివారించడానికి కఠినమైన చర్యకు మద్దతు ఇవ్వాలని జి20ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కోరింది. వాతావరణ మార్పుల అత్యంత వినాశకరమైన ప్రభావాల నుండి మానవాళిని రక్షించడానికి వాతావరణ మార్పుపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ సూచించిన పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే సగటు ప్రపంచ ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. చెప్పుకోదగిన చర్యలు లేకపోవడంతో ఇప్పుడు 1.5%శీ% సి పెరుగుదలను అధిగమించాయి. 'వాతావరణ విపత్తు, మరిన్ని మానవ హక్కుల ఉల్లంఘనలను నివారించడానికి అన్ని శిలాజ ఇంధనాలను వేగంగా తొలగించడం ప్రపంచ ప్రాధాన్యతగా ఉండాలి. ప్రపంచం వాతావరణ విపత్తు వైపు వెళుతోంది. బాధ సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి' అని ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. పర్యావరణ వ్యవస్థలు, జీవ వైవిధ్యం నాశనమవుతున్నందున ప్రజలు ఎన్నో అనర్థాలకు గురవుతున్నారు. ఈ సంవత్సరం తీవ్రమైన కరవు ఆఫ్రికాను ఆవహించింది. ఆసియాలోని చాలా ప్రాంతాలు రికార్డు ఉష్ణోగ్రతలను చవిచూశాయి. ఉత్తర అమెరికా, ఐరోపాలలో విపరీతమైన అడవి మంటలు చెలరేగాయి. జులై ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేడి నమోదైన నెలగా మిగిలింది. మరోవంక, సముద్ర ఉష్ణోగ్రతలు అపూర్వమైన గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. రికార్డు వర్షపాతం ఐరోపా, చైనాలలో ఘోరమైన వరదలకు కారణమైంది. సంపన్న దేశాలు తమ స్వంత వాగ్దానాలు, బాధ్యతల నుండి తప్పించుకుంటూనే ఉంటే, మరింత హాని కలిగించే దేశాలకు తగిన వాతావరణ ఆర్థిక, రుణ ఉపశమనాన్ని అందించడంలో విఫలమైతే, తక్కువ ఆదాయ దేశాలు శిలాజ ఇంధనాల వాడకాన్ని నిలిపివేస్తాయనే కట్టుబాట్లను సహేతుకంగా ఊహించలేము.సంపన్న దేశాలు వాతావరణ మార్పులను అదుపు చేసేందుకు, బాధిత దేశాలకు సంవత్సరానికి కనీసం 100 బిలియన్ల డాలర్ల సహాయం అందజేస్తామని చేసిన ప్రతిజ్ఞలను నిలుపుకోవాలి. పైగా, ఆ మొత్తాన్ని గణనీయంగా పెంచాలి. గత సంవత్సరం అంగీకరించిన ఒక ప్రత్యేక నష్టం, వాతావరణ నిధికి తగిన నిధులు అందించాలి. ఈ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు పరచే విధంగా కార్యాచరణకు దిగాలి. మరోవంక, జి20కి ఘనంగా ఆతిథ్యం ఇస్తున్న భారత దేశం భావప్రకటన, సమావేశాలు, సంఘాలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛను గౌరవించాలి. నిరసన తెలిపే హక్కును కాపాడాలి. ఇటీవలి సంవత్సరాలలో అనేక మానవ హక్కుల ఉల్లంఘనలకు గురిచేయడం ద్వారా ఉద్యమకారులు, పాత్రికేయులు, విద్యార్థులు, విద్యావేత్తలు, పౌర సమాజ సంస్థలతో సహా మానవ హక్కుల పరిరక్షకులపై అణచివేతను తీవ్రతరం చేశారు. పౌర సమాజం స్వేచ్ఛగా పని చేయడానికి, భిన్నాభిప్రాయాలను వినిపించడానికి అనుమతించాలి. వాతావరణ సంక్షోభాన్ని జి20కి అత్యంత ముఖ్యమైన ప్రాధాన్యతగా భారత దేశం గుర్తించింది. వేగంగా పెరుగుతున్న ఉద్గారాలతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా, భారత దేశం ప్రపంచ ఇంధన మార్పులో ప్రముఖ పాత్ర పోషించే అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. అదే సమయంలో శిలాజ ఇంధనాలపై ఆధారపడటంలో తన స్వంత ట్రాక్ రికార్డును పరిష్కరించుకోవాలి.

# మట్టి వినాయకులను పూజిద్దాం



చూడడానికి ఆకర్షణీయంగా, తయారు చేయడానికి అనుకూలంగా, చవకగా ఉండడంతో భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపీ)'తో చేయబడిన వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలు వీధి వీధిన/వాడ వాడన వెలుస్తున్నాయి. పిఓపీతో చేయబడిన అతి భారీ గణేష విగ్రహాల నుంచి చిట్టి వినాయక మూర్తుల వరకు కోట్ల/లక్షల వినాయక విగ్రహాలను ప్రతి ఏట భక్తులు పూజకు వాడడం అనాదిగా జరుగుతుంది. పిఓపీ విగ్రహాల తయారీలో వాడే ప్రధాన రసాయనం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపీ) నుంచి విగ్రహాన్ని ఆకర్షణీయంగా మార్చడంలో వాడే వివిధ ప్రమాదకర రంగుల వరకు ప్రతి ఒక్కటి నిమజ్జనం తరువాత తీవ్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నాయి. మట్టి వినాయకులను తయారు చేయడానికి చాలా సమయం పడుతుందని, ఖరీదు కూడా ఎక్కువగా ఉండడంతో అమ్మకాలు తక్కువగా ఉంటున్నాయి. పిఓపీ విగ్రహాలను తయారు చేయడం సులభం, ఖరీదు తక్కువ, ఆకర్షణీయంగా ఉండడంతో అమ్మకాలు పెరుగుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వినాయక చవితి పర్వదిన వేళల్లో జరుగుతున్న గాలి, జల, శబ్ద, ఘన వ్యర్థాల కాలుష్య పట్ల అవగాహన కలిగి ఉండడం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఆచరణలో పెట్టడం సత్వరమే జరిగేలా అందరం అడుగులు వేయాలి.

**ప్రమాదకర రసాయనం పిఓపీ:**

'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రసాయన నామం కాల్షియం సల్ఫేట్ హెమీ-హైడ్రేట్. దీనికి %ఝుూ4.1/2ఎ2ూ% అనబడే ఫార్ములా ఉంటుంది. గణనాయకున్ని 9 రోజులు పూజించిన పిదప అట్టహాస ఊరేగింపులతో, భక్తి పూర్వక నృత్యాలతో సమీప చెరువు, సరస్సులు, నదులు, కాలువలు(కెనాల్), సాగరాల్లో నిమజ్జనం చేయడంతో వినాయక చవితి పర్వదిన గడియలు ముగుస్తాయి. నీటిలోకి చేరిన పిఓపీ గణేష విగ్రహాలు ప్రమాదకర జల కాలుష్యానికి కారణం అవుతుండడం హెచ్చరికగా భావించాలి. నీటిలో చేరిన పిఓపీ పూర్తిగా కరగడానికి పలు మాసాల సమయం పడుతుంది. విగ్రహ తయారీలో వాడిన పలు రసాయన రంగులు కూడా జలచరాలకు, ఆ నీటిని తాగే జీవులకు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని తెలుసుకోవాలి. గణనాయకుడి తయారీలో వాడిన రంగుల్లో ప్రాణాంతక పాదరసం, సీసం, బేరియం, క్యాడ్మియం, నైట్రేట్స్, నైట్రైట్స్ లాంటి విష లోహాలను వాడడంతో ఈ లోహాలు నిమజ్జన రూపంలో నీటిలోకి చేరుతాయి. పిఓపీ విగ్రహాల నిమజ్జనంతో ఆ నీటిలో ఆమ్లగుణం, టోటల్ డిసాల్వ్‌డ్ సాలిడ్స్, మెర్క్యురీ, లెడ్ లాంటి హెవీ మెటల్స్ గాఢతలు పెరగడంతో జలచరాల ఉనికి ప్రమాదంలో పడడమే కాకుండా ఆ నీటిని తాగే ప్రజలు, జంతువులు, జల మొక్కలు/వృక్ష సంపదల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారి జల వ్యవస్థలు (ఎకో సిస్టమ్ అండర్ వాటర్) ప్రమాదకరంగా మారుతున్నాయని గమనించాలి. వీటికి తోడుగా పిఓపీ విగ్రహాల తయారీలో వాడే థర్మోకోల్, ప్లాస్టిక్ లాంటివని కూడా జల పర్యావరణ విచ్ఛిన్నానికి ఆజ్యం పోస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండలి నిషేధం విధించినప్పటికీ పిఓపీ విగ్రహాల తయారీ యంత్రాంగం దినదినం పెరుగుతూనే ఉన్నది.

**ఇతర కాలుష్య అంశాలు:**

నిమజ్జన ఊరేగింపులో ఉపయోగించే డిజే సౌండ్స్ శబ్దాలు కూడా ప్రమాదకర స్థాయి 55 డెసిబుల్స్ దాటుతూ శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఈ శబ్ద కాలుష్యంతో ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు త్వరగా ప్రభావితం అవుతున్నారు. ఈ నిమజ్జన ఊరేగింపుల్లో తక్కువ స్థాయిలో సౌండ్స్ వాడుతూ భక్తి పూర్వక భజనలు, కీర్తనలు, నృత్యాలతో వినాయకుడిని వేడుకోవాలని పర్యావరణ హితవులు సూచిస్తున్నారు. ఊరేగింపుల వల్ల ప్రమాదకర సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులతో గాలి కాలుష్యం కూడా కలుగుతుందని గమనించాలి. వినాయక చవితి పర్వదినాల్లో భక్తులు సమర్పించుకునే పూలు, లోహ నగలు, పూజా ద్రవ్యాలు, పండ్లు, కొబ్బరి కాయలు, అగరువత్తులు, క్యాంఫర్ బిల్లలు, బట్టలు, ప్లాస్టిక్, ప్లాస్టిక్, థర్మోకోల్ లాంటి పదార్థాల తొలగింపులో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవడం సముచితంగా ఉంటుంది. పర్వదినాల తరువాత చెరువులను, కాలువలను శుద్ధి చేయడానికే కాకుండా వ్యర్థాలను తొలగించడానికి కూడా ప్రభుత్వాలు ప్రతి ఏట కోట్ల రూపాయలను వెచ్చించడం చూస్తున్నాం.

**ఉత్తమ మార్గం ఏమిటీ..?**

మట్టి వినాయకుల తయారీలో కొన్ని విత్తనాలను వాడడం ద్వారా నిమజ్జన అనంతరం మొక్కలుగా ఎదుగుతాయని గమనించాలి. విగ్రహాల తయారీలో వాడే ప్రతి వస్తువులు తిరిగి వాడుకునే (రీసైక్లింగ్) విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆవు పేడతో కూడా విగ్రహాలు తయారు చేసే ఆచారం కూడా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్నది. విగ్రహ తయారీలో వాడుకునే ప్రతి వస్తువు సహజంగా లభించేదిగా ఉండేలా చూసుకుందాం. ప్రమాదకర అందమైన విగ్రహాలకు బదులు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను మాత్రమే పూజలకు వినియోగించాలి. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయడం, సహజ మట్టిని మాత్రమే వినాయకుల తయారీని ప్రోత్సహించడం, పిఓపీ విగ్రహాల తయారీని నియంత్రించడం లేదా క్రమంగా తగ్గించడం, గృహాల్లో పూజలకు వినియోగించిన విగ్రహాలను బకెట్ నీటిలో నిమజ్జనం చేయడం, పంచ లోహ, కాపర్, బ్రాస్ వినాయకులను బకెట్ నీటిలో నిమజ్జనం చేసి తిరిగి అవే విగ్రహాలను వాడుకునే కుటుంబాలు కూడా మనకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. పిఓపీ విగ్రహాలను వినియోగించిన వారు నిమజ్జనం చేయకుండా తిరిగి వాడుకోవచ్చని కూడా సూచిస్తున్నారు. పూజలో వినియోగించిన పండ్లు, ప్రసాదాలు, మిఠాయిలు, కొబ్బరి వంటి పవిత్రతతో కూడిన ఆహార పదార్థాలను భక్తులకు వితరణ చేయడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి. పూలు, కాగితాలను రీసైక్లింగ్ చేయడం కూడా ఓ ఉత్తమ ఆలోచన అని గమనించాలి. నిమజ్జన ఊరేగింపులో 40 డెసిబుల్స్ దాటకుండా మైకులను నియంత్రించాలి. జీవ విచ్ఛిన్నం కాని పదార్థాలను విగ్రహ తయారీలో వాడకుండా నిషేధం విధించాలి. ఈ విషయాలను అవగాహన పరచడానికి బాధ్యతగల పౌరులు, స్వచ్ఛంద సేవకులు, ఎన్‌జిఓలు, ప్రభుత్వ శాఖలు, మత పెద్దలు తమ తమ ఆలోచనలు జోడించాలి. భూమాత పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మన పండుగలను భక్తి పూర్వకంగా పరిమిత హద్దులను ఏర్పరచుకొని జీవకోటి ఆయురారోగ్యాలకు పునాదులు వేద్దాం. పర్యవరణ హిత మట్టి గణపతులను పూజిద్దాం. ఆకు పచ్చ ఆలోచనలకు ఆజ్యం పోద్దాం. ఆరోగ్య ప్రదాత అయిన తొలి పూజలను అందుకునే హరిత వినాయకుడికి మనస్ఫూర్తిగా దండం పెడదాం, దీవెనలు పొందుదాం. పిఓపీ గణేషులు వద్దు - మట్టి వినాయక విగ్రహాలే ముద్దు. సే నో టు పిఓపీ గణేషా బీ సే ఎస్ టు క్లేవినాయకా ! గణపతి బప్పా మోరియా బీ జై గణేష బీ జై జై గణనాయకా.

# బీజాపూర్ మొఘల్‌లో విలీన నేపథ్యం

చరిత్ర పుటలను తిరగ వేస్తే సెప్టెంబర్, 12వ తేదీన అదిల్ షాహీ వంశం పతనమైన ఘటన కన్పిస్తుంది. ఔరంగ జేబుతో 1686వ సంవత్సరంలో జరిగిన యుద్ధంలో బీజాపూరు రాజ్యం ఓడిపోయింది. దానితో మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది. ఆదిల్షా షాహీ వంశము పతనమైంది. ఆదిల్‌షాహీ వంశము 1490 నుండి 1686 వరకు బీజాపూరు కేంద్రంగా దక్కన్ పీఠభూమి యొక్క పశ్చిమ ప్రాంతాన్ని ఏలిన షియా ముస్లిం సుల్తానుల వంశము. బీజాపూరు 1347 నుండి 1518 వరకు బహమనీ సుల్తానుల రాజధానిగా ఉంది. 15వ శతాబ్దం చివరలో ఈ సామ్రాజ్యం క్షీణించి, తుదకు 1518లో అంతరించి పోయింది. బహమనీ సుల్తానుల సామంతులుగా ఉన్న ఆదిల్ షాహీలు బహమనీ సామ్రాజ్య పతనం తరువాత స్వతంత్ర రాజులైనారు. ఆదిల్‌షాహీ వంశపు స్థాపకుడు యూసుఫ్ ఆదిల్‌షా. బీజాపూరు సుల్తాన్ 1686, సెప్టెంబరు 12న ఔరంగజేబుతో యుద్ధంలో ఓడిపోయి, మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది.1620లో రెండవ ఇబ్రహీం ఆదిల్‌షా పాలనలో బీజాపూర్ స్వతంత్ర రాజ్యంగా కాక ముందు ఈ వంశ వ్యవస్థాపకుడు యూసఫ్ ఆదిల్ షా (1490-1510), బీజాపూర్ రాజ్య విభాగానికి గవర్నర్ గా నియమింప బడ్డాడు. యూసఫ్ ను, ఆయన కొడుకు ఇస్మాయిల్ ను ఆదిల్ ఖాన్ బిరుదుతో వ్యవహరించే వారు. ఖాన్ అంటే పర్షియన్, మంగోలియన్ భాషల్లో నాయకుడు అని అర్థం. షా బిరుదు కన్నా తక్కువ స్థాయి కలిగినదే అయినా ఖాన్ అనేది రాచ మర్యాద కలిగిన బిరుదు. యూసఫ్ మనవడు ఇబ్రహిం ఆదిల్ షా 1 (1534-1558), తో "ఆదిల్ షా" బిరుదు సామాన్య వాడుకలోకి వచ్చింది. బీజాపూర్ సుల్తానుల సరిహద్దులు కాలానుగుణంగా మారుతూ వచ్చాయి. ఈ రాజ్య ఉత్తరపు టెల్లలు ఎప్పుడూ స్థిరంగానే ఉన్నాయి. ప్రస్తుత దక్షిణ మహారాష్ట్ర నుంచి ఉత్తర కర్ణాటక వరకూ ఈ రాజ్యం విస్తరించి ఉండేది. రాయచూరు అంతర్వేది ప్రాంతాన్ని గెలవడంతో దక్షిణం వైపు వారి విస్తరణ ప్రారంభమైంది. 1565లో తళ్ళికోట యుద్ధంలో గెలుపుతో విజయనగర సామ్రాజ్యాన్ని గెలుచుకుని ఇంకా దక్షిణానికి జరిగారు. మొహమద్ ఆదిల్ షా (1627-1657), తరువాతి దండయాత్రలతో బీజాపూర్ అధికారపు సరిహద్దు మరింత దక్షిణాన ఉన్న బెంగళూరు వరకూ వచ్చాయి. పశ్చిమాన పోర్చుగీస్ పరిపాలనలో ఉన్న గోవా, తూర్పున కుతుబ్ షాహీ వంశం పాలిస్తున్న గోల్కొండ రాజ్యం వరకూ బీజాపూర్ రాజ్యం విస్తరించి ఉండేది.బహమనీ ప్రావిన్సు రాజధాని అయిన బీజాపూర్ నే వీరు కూడా చివరి వరకూ రాజధానిగా కొనసాగించారు. ఇబ్రహీం ఆదిల్ షా (1534-1558), అలీ ఆదిల్ షా (1558-1579) బీజాపూర్ నగరాన్ని పునర్నిర్మించారు. వీరిద్దరి పరిపాలనా కాలంలో నగరానికి ప్రహరీ, కాంగ్రిగేషన్ మసీదు, రాజభవనాలు, ప్రధాన నీటి సరఫరా మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టారు. వారి వారసులు అయిన ఇబ్రహం ఆదిల్ షా (1580-1627), ఆదిల్ షా (1627-1657), అలీ ఆదిల్ షా (1657-1672) లు బీజాపూర్ ను సుందరమైన రాజభవనాలు, మసీదులు, సమాధులు, ఇతర కట్టడాలతో మరింత అలంకరించారు. దక్కన్ సుల్తనేట్, ఇండో - ఇస్లామిక్ నిర్మాణ శైలికి అత్యుత్తమ ఉదాహరణాలలో ఒకటిగా నిలిచింది బీజాపూర్ నగరం. బహమనీ సామ్రాజ్యం పతనం కావడంతో బీజాపూర్ లో అస్థిరత నెలకొంది. విజయ నగర సామ్రాజ్యం, ఇతర దక్కన్ సుల్తానేట్ లతో నిరంతర యుద్ధాల కారణంగా రాజ్యంలో అభివృద్ధి క్షీణించింది. దక్కన్ సుల్తానేట్ మిత్ర రాజ్యాలన్నీ కూటమిగా కలసి 1565లో తళ్ళికోటలో విజయనగర రాజుల్ని ఓడించి, సామ్రాజ్యాన్ని గెలుచు కున్నారు. బీజాపూర్ ఎన్నో ప్రయత్నాల తరువాత ఆఖరుకి పొరుగు సుల్తా నేట్ అయిన బీదర్ ను 1619లో గెలుచు కున్నారు. పోర్చుగీస్ సామ్రాజ్యం గోవాలోని ఆదిల్ షాహికు చెందిన రేవు పట్టణంపై తీవ్ర ఒత్తిడి కొనసాగించే వారు. ఈ రేవుపై పోర్చుగీస్ వారు పెత్తనం చెలాయించేవారు. ఆఖరుకు ఇబ్రహిం పరిపాలనా కాలంలో ఆ రేవు పట్టణాన్ని పోర్చుగీస్ వారు గెలుచు కున్నారు. ఛత్రపతి శివాజీ తిరుగుబాటుతో కొంత ఇబ్బంది ఎదుర్కున్నా, కొన్నాళ్ళు బీజాపూర్ రాజ్యం స్థిరంగానే కొనసాగింది. శివాజి తండ్రి షాజీ బోన్స్ లే ఆదిల్ షా పాలనలో మరాఠా ప్రాంతానికి ప్రధాన సేనాధిపతిగా పనిచేశాడు. తరువాతి కాలంలో శివాజీ మరాఠా ప్రాంతాన్ని గెలుచుకుని స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ముందు మరాఠా సామ్రాజ్యం భారతదేశం లోని అతిపెద్ద సామ్రాజ్యంగా నిలిచింది. 16వ శతాబ్దం చివరి భాగంలో బీజాపూర్ సామ్రాజ్యానికి మొఘల్ సామ్రాజ్యం దక్కన్ ప్రాంతంలో విస్తరణ ప్రారంభం వల్ల అతిపెద్ద ముప్పు మొదలైంది. శివాజీ తిరుగు బాటుతో బలహీనపడిన బీజాపూర్ సామ్రాజ్యంపై మొఘల్ రాజులు సులువుగా అదుపు సంపాదించ గలిగారు. ఆదిల్ షాహీ సామ్రాజ్యంపై వివిధ ఒప్పందాలు విధించడం ద్వారా మొఘలులు బీజాపూర్ లో విదేశీ పరిపాలన చేయడం ప్రారంభించారు. కొన్ని దశల అనంతరం 1636లో బీజాపూర్ రాజ్యం అధికారికంగా మొఘలుల అధీనంలోకి పాక్షికంగా వెళ్ళిపోయింది. 1686లో బీజాపూర్ రాజ్యాన్ని ఆక్రమించు కోవడానికి ముందు నుంచీ ఆదిల్ షాహీల ఖజానాను ఖాళీ చేస్తూ వచ్చారు మొఘలులు.వాస్తవానికి 13వ శతాబ్దం ఆఖరి కాలంలో జిల్లాభూభాగం ఖిల్జీ సుల్తానేట్, ఢిల్లీ సుల్తానేట్ లోకి చేర్చబడింది. 1347లో జిల్లా భూభాగాన్ని గుల్బర్గాకు చెందిన బహ్మనీ సుల్తానులు ఆక్రమించు కున్నారు.

# జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ ) :** జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి సోమవారం సాయంత్రం జగనన్న ఆరోగ్య సురక్ష, వ్యవసాయం, ఈ క్రాఫ్ బుకింగ్, పీఎం కిసాన్ ల్యాండ్ లింకేజ్, రెవెన్యూ, రీ సర్వే, విద్య, నాడు -నేడు పనులు, గడపగడపకు మన ప్రభుత్వం, ఉపాధి హామీ, ప్రాధాన్యత భవనాలు, హౌసింగ్, జగనన్నకు చెబుదాం, స్పందన తదితర అంశాలపై ఆర్డీఓలు, నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడం మరియు అవగాహన పెంపొందించే లక్ష్యంతో గ్రామ ఆరోగ్య కేంద్రాలు మరియు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రతి ఇంటిని ప్రతి వ్యక్తిని కవర్ చేయాలని, ప్రతి పౌరుడితో ఇంటరాక్ట్ అయి ఆరోగ్య వివరాలను గుర్తించాలన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, నవంబర్ మొదటి, రెండవ వారం వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని 431 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నలుగురు డాక్టర్లు పాల్గొనడం జరుగుతుందని, ఇందులో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు ఉంటారన్నారు. ఇందులో భాగంగా వాలంటీర్లు రెండుసార్లు ఇంటింటి క్యాంపెయిన్ చేయాలని, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు ఒకసారి ఇంటింటికి వెళ్లాలన్నారు. క్యాంపెయిన్ లో భాగంగా ఆరోగ్యశ్రీ యాప్ ను ఫోన్లో డౌన్లోడ్ చేయించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం, 104, 108, ఆరోగ్యశ్రీ సేవలు, తదితర అన్ని రకాల అంశాలపై ఇంటింటి క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. అండర్ వెయిట్, స్టంటెడ్ చిన్నారులు, అనిమియా గర్భవతులను గుర్తించాలని, వారు తీసుకోవాల్సిన మందులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పాత్ర ఎంతో ముఖ్యమని, ఇందులో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిహెచ్ఓల పాత్ర కూడా ప్రధానమైనదన్నారు. హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసే 15 రోజులు ముందుగానే క్యాంపెయిన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ముందుగా క్లస్టర్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్లతో ఒక టీమ్, మరో టీమ్ తహసిల్దార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (పిఆర్ అండ్ ఆర్డీ), తదితరులతో ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ తహసిల్దార్, ఆఫీసు అసిస్టెంట్ లతో ఒక టీమ్, తహసిల్దార్, అడిషనల్,జోనల్ కమిషనర్, ఆఫీస్ అసిస్టెంట్లతో ఒక టీం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా టీంలు షెడ్యూల్ ప్రకారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపుల నిర్వహణ చేపట్టాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం యొక్క లబ్ధిని క్యాంపైన్ లో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంపై సిహెచ్వోలు, వాలంటీర్లు, ఏఎన్ఎంలకు వచ్చే బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి క్యాంపెయిన్ లో భాగంగా బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై తెలియజేయాలని, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై వివరించాలన్నారు. జిల్లాలో 16 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదయిందని, ఈ నేపథ్యంలో సాగు చేసిన పంటలు కాపాడుకునేందుకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖరీఫ్లో సాగు చేసిన పంటలు ఎలా కాపాడుకోవాలి అనే దానిపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, ఏడీఏలు పర్యటించాలని, పంటలు పరిశీలించాలన్నారు. వచ్చే సీజన్లో పంటల సాగుపై ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో ఈ క్రాఫ్ బుకింగ్ ప్రక్రియ చాలా నిదానంగా ఉందని, వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 15 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణం పూర్తయి అప్పగించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్లను వెంటనే 10 రోజుల్లోపు ప్రారంభించాలన్నారు. నిర్మాణంలో ఉన్న మిగిలిన భవనాలు అక్టోబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి వేగంగా పనులు చేయించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో 1,389 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 398 పనులు మాత్రమే పూర్తి కావడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందులో ఇప్పటివరకు 41 పనులు గ్రౌండ్ కావాల్సి ఉందని, అదనపు దృష్టిసారించి వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లుల అప్లోడ్ పెండింగ్ ఉన్నాయని, వచ్చే సోమవారంలోగా పెండింగ్ ఉన్న బిల్స్ లను వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. హౌసింగ్ సంబంధించి ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ గాయత్రీ దేవి, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, స్టేట్ నోడల్ ఆఫీసర్ డిడి శ్రీనివాసులు రెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, పిఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, మెప్మా పిడి విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇషాన్ బాషా, డిఆర్డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుకు గురైన గోవిందు టిడిపి కార్యదర్శి



**డోన్: సెప్టెంబర్:11 (జనసూర్య శ్రీ)** టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్ పంపడంతో , తక్షణమే చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని నిరసన చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డి పల్లె గోవిందు గుండె పోటుకి గురి కావడం జరిగింది. ప్రస్తుతం కర్నూలు లోని గౌరి గోపాల్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నారు.

## నేతలను ముందస్తు హౌస్ అరెస్ట్ నోటీసులు పంపిణీ పోలీసులు



**మడకశిర సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ)** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమ అరెస్టు అని చెప్పేసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మొత్తం మీద బందుకు పిలుపునిచ్చి ంది. అందులో భాగంగానే పోలీసులు మడకశిర పట్టణంలో బాలాజీ నగర్ లో ఉన్న మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి కి ఎస్ఐ లోకేష్ హౌస్ అరెస్ట్ వారెంట్ ను అందజేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు అమరాపురం ఏఎస్ఐ రామాంజనేయులు హౌస్ అరెస్ట్ వారెంట్ ను అందజేశారు. నియోజకవర్గంలో చాలామంది కార్యకర్తలకు నాయకులకు హౌస్ అరెస్ట్ వారెంట్లు పోలీసులు అందజేశారు.

## ఆసుపత్రిసూపరింటెండెంట్ కు సి.పి.ఐ.యంఎల్.న్యూ డెమోక్రసీ పార్టీవినతి పత్రం అందజేత



**గుంతకల్లు సెప్టెంబర్ 11 ( జన సూర్య శ్రీ) :** సదరం సర్టిఫికెట్ లో వెంటనే ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గుంతకల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఆసుపత్రికి వివిధ రకాల అంగ వైకల్యాలకు సదరం సర్టిఫికెట్ల కోసం, స్లాబ్ బుక్ చేసుకుని, జిల్లా నలుమూలల నుండి వచ్చివైదద్యులతో, చెకప్ చేయించుకుని, సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇంతవరకూ సర్టిఫికెట్లు మంజూరు కాక అనేకమంది మానసికంగా క్రుంగిపోతున్నారు. వైకల్యం ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు సదరం సర్టిఫికెట్లు ఉంటే, రిజర్వేషన్ ద్వారా పాఠశాలల్లో, కళాశాలల్లో సీట్లు పొందే అవకాశం ఉన్నది. వైద్యులకు మాత్రం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వైకల్యం ఉన్నవారు, ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను, పింఛన్లను, సౌకర్యాలను కోల్పోతున్నారు.వేంటనే స్పందించిన పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వినతిపత్రం పేర్కొన్నారు

## తెలుగు తమ్ముళ్లు భారీగా నిరసన వ్యక్తం



అడుగడుగునా పోలీసుల అణిచివేత....

తగ్గేది లేదన్న ...టిడిపి

**కుందుర్పి, సెప్టెంబర్ ,11 ,(జన సూర్య శ్రీ ):-** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టుకు నిరసనగా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సోమవారం బంద్ కు పిలుపునిచ్చింది. అందులో భాగంగా

కుందుర్పి మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బంద్ నిర్వహించారు. కుందుర్పి మండలంలోని వివిధ గ్రామాల్లో, సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలను, అంగనవాడి సెంటర్లను మూసివేయించి ఆయా, గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్ నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వెనుదిరిగి వెళ్లిపోయారు. స్థానిక పార్టీ నాయకులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ఖండిస్తూ నినాదాలు చేసారు. బాబును వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా మండల కేంద్రంలో మండల పార్టీ నాయకులు ప్రధాన రహదారిపై బైటాయించారు. కుందుర్పి సీనియర్ నాయకులు పెద్ద నరసింహప్ప, స్థానిక టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగనాథ్, కుందుర్పి మండల యస్ ,సి, సెల్ అధ్యక్షులు వెట్టి హనుమంతరాయుడు, అప్పాజీపాళ్యం వెంకటేష్ లు నడి రోడ్డు పై వాహనాలకు అడ్డంగా పడుకొన్నారు. అవేశానికి లోనైన కుందుర్పి పోలీసులు నిరసనకార్లను, ఈడ్చుకెళ్లి కుందుర్పి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్ళ నిరసన కార్యక్రమాన్ని కుందుర్పి పోలీసులు తీవ్రంగా అణిచివేశారు. మండలంలోని రుద్రంపల్లి, అప్పాజీపాళ్యం గ్రామాలకు చెందిన కురుబ మారుతీ, బోయ, వెంకటేష్ లపై లాఠీ ఛార్జ్ చేసారు. అనంతరం వెంకటేష్ ను పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పార్టీ నాయకులు రెండు బృందాలుగా విడిపోయి, ప్రభుత్వ కార్యాలయాలు, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, హైస్కూల్ లను మూయించారు. ఎనుములదొడ్డి గ్రామంలో ఎర్ర బస్సులను నిలిపివేశారు. తెనగల్లు, తూమకుంట, బెస్తరపల్లి, జంబుగుంపల, మహంతపురం, నిజవల్లి, మలయనూరు, మాయదార్లపల్లి, బసాపురం, ఆపిలేపల్లి, కరిగానపల్లి, యర్రగుంట తదితర గ్రామాల్లో బంద్ ను సంపూర్ణంగా పాటించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల పార్టీ కార్యవర్గంతో పాటు, వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్బారెడ్డిని అదుపులోకి తీసుకున్నా పోలీసులు



**డోన్: సెప్టెంబర్:11 (జనసూర్య శ్రీ):** నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్ పంపిచడంతో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి నిరసనలు వ్యక్తం చేశారు. డోన్ పట్టణంలో కొత్తబస్టాండు దగ్గర ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి సోమవారం నిరసన చేపట్టడంతో సుబ్బారెడ్డి ని తెదేపా నాయకులను కార్యకర్తలను, పోలీసులు డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడినుండి సుబ్బారెడ్డిని రాచర్ల పోలీస్ స్టేషన్ కు పోలీసులు తరలించారు.

## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**మదనపల్లి సెప్టెంబర్ 11 (జనసూర్య శ్రీ) :** రాజంపేట ఎంపీ, లోకసభ ప్యానల్ స్పీకర్, లోకసభ వైసిపి పక్షనేత, ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కొత్తవారిపల్లి సర్పంచ్ మహేష్ బాబు పాల్గొన్నారు..సోమవారం నిర్వహించిన ఈ అన్నదానంలో నిరుపేదలు, బిక్షాటకులు, ప్రయాణికులు, స్థానికులు పాల్గొని ఆకలి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ రాజకీయంగా తాను గురువుగా భావించే ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినం రోజున పేదల ఆకలి తీర్చడం సంతోషమన్నారు. అతి చిన్న వయసులోనే రాజకీయంగా ఉన్నత స్థానంకు చేరుకున్న మిథున్ రెడ్డి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. తన రాజకీయ భవిష్యత్తు మరింత అత్యున్నత స్థానంకు చేరుకొని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## లేపాక్షి టిడిపి బంద్ భగ్నం చేసిన పోలీసులు.





పోలీస్ స్టేషన్ కు తరలింపు.

**లేపాక్షి , సెప్టెంబర్ 11,( జన సూర్య శ్రీ):-** మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రిమాండ్కు నిరసనగా తెలుగుదేశం నాయకులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్సై మునీర్ అహ్మద్ తన సిబ్బందితో లేపాక్షి బస్టాండ్ చేరుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్ తరలించారు. వివరాల్లోకి వెళితే...... సోమవారం ఉదయం మండల పరిధిలోని పలు గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించేందుకు మండల కేంద్రమైన లేపాక్షిని చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సై మునీర్ అహ్మద్ సిబ్బందితో లేపాక్షి బస్టాండ్ చేరుకున్నారు. నిరసన కార్యక్రమానికి వచ్చిన మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప, నాయకులు మారుతీ ప్రసాద్, సిరివరం కృష్ణప్ప, నాగలింగారెడ్డి, ఆనంద్ కుమార్, చంద్రశేఖర్ గౌడ్ ,ఈడిగ రమేష్, మైనార్టీ నాయకులు షేక్షావలి, బయన్నపల్లి రవి, ఆవుల రెడ్డి తదితరులను పోలీసులు స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా మైదుగోళం గ్రామంలో సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వెంటనే ఎస్సై సిబ్బందితో అక్కడకు చేరుకుని నిరసనకారులను పోలీస్ స్టేషన్ తరలించారు. అదేవిధంగా కల్లూరు గ్రామంలో తెలుగు రాష్ట్ర మహిళా రామాంజనమ్మ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పోలీసులు వారిని కూడా లేపాక్షి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా పులమతి సడ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అశ్వర్థ ఆధ్వర్యంలో రహదారి దిగ్బంధం చేశారు. విషయం తెలుసుకొన్న పోలీసులు నిరసన కారులందరినీ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మారుతి ప్రసాద్, సిరివరం కృష్ణప్ప తదితరులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో సిఐడి అధికారులు పలువురు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గారన్నారు. న్యాయం బాబు వైపే ఉందని ,త్వరలోనే మా నాయకుడు ఇంటికి క్షేమంగా తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .పోలీస్ స్టేషన్కు తరలించిన వారిలో కోడి పల్లి ఎంపీటీసీ నాగరాజు, హనుమంతరాయప్ప, లతోపాటు పలువురు ఉన్నారు.

## బంధు కారణంగా ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు .




**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 11 (జనసూర్య శ్రీ) :** శ్రీ సత్య సాయి జిల్లాలో బంధు కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని న్యాయస్థానం రిమాండ్ కు పంపగా ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు, జిల్లాలో సోమవారం తెల్లవారుజాము నుండి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు . పుట్టపర్తి ,కొత్తచెరువు, ధర్మవరం టౌన్ లో పోలీస్ బందోబస్తు విధులను నిర్వహిస్తున్న , పోలీస్ అధికారులకు భద్రత ఏర్పాట్లపై ఆదేశిస్తూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాలలో ఉదయం ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి పర్యటించి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. శాంతి భద్రతల ఏర్పాటులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారులపైన, ముఖ్య కూడళ్లలో, బస్టాండ్ లలో ప్రధాన, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోలీస్ పికెట్లు, పెట్రోలింగ్ ఏర్పాట్లు చేసి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్కడ, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించడం జరిగింది. జిల్లాలో 30 యాక్ట్ అమలులో ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవనిఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి హెచ్చరించారు.

## , అత్యంత శక్తి వంత మైన భారతదేశం 3 వ స్థానం.



**పుట్లూరు సెప్టెంబర్ 11,( జన సూర్య (శ్రీ ) :** – భారతీయ జనతా పార్టీ పుట్లూరు, మండల అధ్యక్షుడు కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రము లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం మూడో అత్యంత శక్తి దేశంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి వల్ల చోటు సంపాదించుకుందని స్వీట్లు పంచి బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు దేశ ప్రజలకి ఎంతో గర్వకారణం.ఇది దేశ ప్రధాన మంత్రి వల్లే సాధ్యమని నేను ప్రగాఢంగా నమ్ముతున్నాము.ఇలాగే కొనసాగితే మన భారతదేశం,ప్రపంచములో అగ్ర దేశంగా అవతరించి,మొదటి స్థానంలో నిలవడం ఖాయం.కావున,దేశ ప్రజలు ,నరేంద్ర మోడీ ని మళ్ళీదేశ ప్రధానిగా గెలిపించవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమములో పుట్లూరు మండలం ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి, ఎం. సూర్య నారాయణ రెడ్డి,వెంకటయ్య, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు రాగేని రామంజీ యాదవ్,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు రామ్మోహన్,ప్రధాన కార్యదర్శి రామాంజన రెడ్డి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై తనకల్లు పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నా



**తనకల్లు సెప్టెంబర్ 11 జన సూర్య శ్రీ :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బంద్ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సత్య సాయి జిల్లా తనకల్లు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగబూషణంనుఅరెస్ట్ చేసి తనకల్లు పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలుగు యువత గౌనోరి గోపినాథ్,మైనార్టీ నాయకులు జియా ఉల్లా , షబ్బీర్ మండల కార్యనిర్వాహక కార్యదర్శి పులికంటి నర్సింహులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బయ్య, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు జల్లా రవి, బూత్ ఇంచార్జి కొండ పార్లమెంటు ఉపాధ్యక్షురాలు శోభారాణి మంజునాథ్ మంద్లి పల్లి ఒబులెసు,కూరబ సంగం ఉపాధ్యక్కుడు కిష్టప్ప, పీజీ కిష్టప్ప, సాంబా , తథితరుల తనకల్ పోలీసులు అరెస్ట్ చేశారు

## . తెదేపా ద్వీతియ శ్రేణి నాయకులను అరెస్ట్




**అనంతపురం పట్టణం సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ)** మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు అరెస్ట్ కు ని రసనగా 1.2.3.4. వ టౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ముందుస్తు లో భాగంగా. తెదేపా ద్వీతియ శ్రేణి నాయకులను అరెస్ట్ చేశారు. ఈరోజు ఉదయం నుండి. పె ద్ద ఎత్తున వామపక్ష, తెదేపా ,జనసేన నాయకులన సప్తగిరి సర్కిలోనూ క్లాక్ టవర్ సర్కిల్ వద్ద నిరసనలు వ్యక్తం చేసారు అక్రమ అరెస్టు,కక్ష సాధింపులు విరామించాలని నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ. రాష్ట్రము.లో శాంతి భద్రతలు లో పించాయి కక్ష సాధింపుల తో జగన్ రాష్ట్రాన్ని పాలిస్తున్నడు. ఏఫ్.ఐ. ర్ లో పేరు చంద్రబాబు లేక పోయినా చంద్రబాబు ను అరెస్ట్ చే యడం సబబు కాదన్నారు. బందు లో భాగంగా. మందుగానే. పట్టణంలో ప్రధాన కూడళ్ళలో దుకాణాలు స్వచ%శ్రీ%దంగా ముసి వేశారు.. ఆర్. టీ. సి. బస్సులు. డిపో లకు పరిమితం అయ్యాయి. మొత్తము మీద పట్టణములో బంధు పాక్షికంగా జరిగింది

## ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మ దగ్ధం.



**తనకల్లు సెప్టెంబర్ 11 జన సూర్య శ్రీ :** తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో సోమవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, నేతృత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార మదంతో అక్రమ కేసులను బనాయించి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,ను అక్రమ అరెస్టు చేయడం నీచమైన చర్య అని రాజకీయంగా పోరాడలేని వ్యక్తులే ఇటువంటి కక్ష పూరిత చర్యలు తీసుకుంటారు ఇటువంటి చర్యలకు ప్రతి చర్యలు తప్పకుండా ఉంటాయని ఆయన హెచ్చరించారు. 14 ఏళ్ళు సిఎం,74 ఏళ్ళు వయసులో ఉన్న చంద్రబాబు నాయుడు ను కక్షపూరితంగా అరెస్టు చేసి వేధించడం అన్యాయం.. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ రాష్ట్రతెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ తాజు ఖాన్, శివ, ఫయాజ్ నరేష్, వినోద్ అనీల్, ముజీబ్, దాము, జల్లారవి, రెడ్డి ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం



**మడకశిర సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ)** మడకశిర నియోజకవర్గం లో తెలుగు నేతలకు నాయకులకు పోలీసు ముందస్తు హౌస్ అరెస్ట్ నోటీసులు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ బందుకు పిలుపునివ్వడంతో కార్యకర్తలు పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా బందును విజయవంతం చేశారు. 45 ఏళ్ళు రాజకీయం అనుభవం ఉన్న 14ఏళ్ళు ముఖ్యమంత్రి గా, 15 ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడిగా, మంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా అపార అనుభవం ఉన్నటువంటి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు కక్ష సాధింపు చర్యగా తెదేపా నాయకులు ముక్తా కంఠంతో గగ్గోలు పెడుతున్నారు. ముఖ్య మంత్రిపై రోడ్లు మీద నిరసనలు వ్యక్తం చేస్తూ బందును విజయవంతం చేశారు. నియోజకవర్గంలో ఆగలి, అమరాపురం, గుడిబండ, రోళ్ళ, మడకశిర మండల కేంద్రాలలో కాకుండా గ్రామాల్లో సంపూర్ణంగా బందును పాటించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై అనంతగిరిల్లో నిరసన

**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ)** సంత బయలు దగ్గర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు ,జనసేన పార్టీ ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసనగా కార్యక్రమం చేపట్టడంతో ప్రజలందరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కొట్యాడ అప్పారావు నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలుగుతుందని పార్టీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో ప్రజలు పార్టీ కార్యకర్తలు యువకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తమ పార్టీ అధ్యక్షుడు ఎప్పటికీ తప్పు చేయరని తెలిపారు అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు జోగులు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టులు చేస్తే ప్రజలందరూ ప్రభుత్వంపై తిరగబడాల్సిన రోజు వస్తుందని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రి చేసి వేల కోట్లు దోచేసిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలను వైఎస్ఆర్ పార్టీ నాయకులను తప్పక జైలుకు వెళ్లే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు తప్పుడు అబియోగాలు సృష్టించి అక్రమంగా తమ నేత జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన తెలిపారు మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలా పిరికిపందే చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ



నాయకులు బిడ్డ లక్ష్మణ్.రంజిత్. శ్యామ్.కృష్ణ. జానకి.దయానిధి. సుందర్రావు.రమేష్. బాబి.జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి. కాల్ రాజు. ఆనంద్. రైతులు.తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు తగదు.

.టిడిపి జనసేన కార్యకర్తలు ధర్నా.




**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ):–** అనంతగిరి బొర్రా పర్యటక కేంద్రం పరిసరాల ప్రాంతం లో సోమవారం టీడీపీ అధినేతను అక్రమ అరెస్టును నిరసిస్తూ తక్షణమే బెయిల్ మంజూరు చేయాలని బొర్రా గుహలు, చిరు వ్యాపారాలు, హెూటల్స్, మోటార్ ఫీల్డ్ , తదితర అన్ని సంస్థలు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించారు.పర్యటకులను మధ్యాహ్నం రెండు గంటల వరకు అనుమతించలేదు. తద్వారా టిడిపి, జనసేన, కార్యకర్తలు భారీగా ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్ని అప్పారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని తక్షణమే బెయిల్ పై విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆంధ్ర రాష్ట్రమంతా భారీ స్థాయిలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. వారితో జనసేన వాలంటీర్ కుర్ర రమేష్, జన సైనికులు, సీనియర్ టిడిపి నాయకులు రఫీ, ద్వారు, భాస్కర్, పొత్తి, సత్యనారాయణ, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బసవేశ్వర స్వామి సంప్రోక్షణ మహెూత్సవం



**అగళి సెప్టెంబర్ 11.(జనసూర్య (శ్రీ):** మండల కేంద్రమైన అగళి గ్రామంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ సంప్రోక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం పూలు మామిడి ఆకుల తోరణాలతో శ్రీ ఆలయాన్ని అలంకరణ, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ బసవేశ్వర స్వామి వారికి వేదపండితులు సుబ్రహ్మణ్యం స్వామి శాస్త్రి ఆధ్వర్యంలో గంగా పూజ, గణపతి పూజ, స్వస్తి వాసన, దేవా నాంది, మాతృక పూజ, పంచగవ్య, ఋత్వీగ్వరణ, రక్షా సూత్రధారణ, మహాస్నపన, కల శా స్థాపన, నవగ్రహారాధన, రాక్షఘ్న హెూమం,వాస్తు హెూమం, అఘోరాస్త్ర హెూమము, రుద్ర పారాయణ, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం స్వామివారికి నవగ్రహముఖ పరస్పర మూర్తి హెూమం, అఘోర రుద్రహెూమం, దుర్గ హెూమం, పూర్ణాహుతి,దేను దర్శన, రక్తాన్న దర్శన,దర్పణా దర్శ న, కుష్మాండా స్పోటన, నారీకేల స్పోటన, కళాశా ప్రాకారోత్సవ, కళాశోదక మార్జన, శ్రీ రుద్ర సూక్త పారాయణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## 13 న పాడేరులో దర్నా కార్యక్రమం జయప్రదం చేయండి



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ):–** అంతర్జాతీయ ఆదివాసీ హక్కులు దినోత్సవం సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న పాడేరు ఐటీడీఏ ముందు జరిగే ధర్నా కార్యక్రమను ఆదివాసీలు జయప్రదం చేయాలని జేఏసీ కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ పిలుపునిచ్చారు. కో కన్వీనర్ రవీంద్ర మాట్లాడుతూ ఆదివాసీల భూములు ఇప్పటికే అన్యాక్రాంతం అవుతున్నాయి. 1/70 సెక్షన్ చట్టానికి సైతం తూట్లు పొడుస్తున్నారని ఇలానే కొనసాగితే భవిష్యత్ లో ఆదివాసీల భూములు ఆదివాసేతార వారి చేతుల్లో బంది అయ్యి ఆదివాసులందరు బానిసలుగా మారె పరిస్థితి ఏర్పాడే రోజులు దాపురించాయని ఆగ్రహం వ్యక్త పరిచారు. మరో కో కన్వీనర్ మురళి మాట్లాడుతు జీవో 3 వంటి ముఖ్యమైన జీవో లు రద్దు చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు గిరిజన హక్కులు చట్టాలు అంటే ఏమాత్రం గౌరవం లేదు అందుకే పోరాటం చేసైనా హక్కులు సాధించుకోవాలి కో కన్వీనర్ రంజిత్ మాట్లాడుతూ మైనింగ్ మాఫియా ఎక్కువ అయ్యి గిరిజన ప్రాంతం మొత్తం దోచుకొని పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటికి అనేక ప్రాంతల్లో మైనింగ్ వల్ల హక్కులు చట్టాలు ఉల్లంగించి జాతి అన్యాయం కావడానికి కారకులు అవుతున్న రని వారినుండి జాతిని కాపాడుకుందాం అని అన్నారు

## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు .



**లేపాక్షి ,సెప్టెంబర్ 9 ,(జన సూర్య (శ్రీ):–** హిందూపురం పట్టణంలో లోక్ సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు వైకాపా నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు .ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణు రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ సభ్యులు వేణు రెడ్డి ప్యానెల్ స్పీకర్గా మంచి పేరు గడించారన్నారు. మిథున్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులను సాధించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేణు రెడ్డి తెలిపారు. అనంతరం మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లోకేష్ వాల్మీకి, వైయస్సార్సీపీ నాయకులు వాల్మీకి సుభాష్ గాంధీ, మార్కెట్ చాంద్, తిప్పే రుద్రయ్య, సోమశేఖర్ రెడ్డి, ఇలియాజ్, మలుగూరు శివన్న, చాంద్ బాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పై కక్షసాధింపుచర్యఅవివేకం,బిజనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ.




**గుంతకల్లు సెప్టెంబర్ 11 (జన సూర్య (శ్రీ)** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకునిరసనగాతెలుగుదేశం పార్టీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ మద్దతు తెలపడంతో బంద్ కు శాంతియుతంగా జనసేన పార్టీ సంఘీభావం తెలిపారు.చంద్రబాబు అరెస్టు ను గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వాసగిగి మణికంఠ మాట్లాడుతూ ప్రజా పక్షం వహిస్తూ మాట్లాడే ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష సాధింపుతో కేసులు, అరెస్టులతో వేధింపులకు జగన్ సర్కార్ పాల్పడుతోంది .ఇలాంటి చర్యలను జనసేన ఎప్పుడూ నిరసిస్తోంది, రాజకీయప్రత్యర్థులరాజకీయంగాఎదుర్కోవాలి తప్ప వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలకుపాల్పడడంఅవివేకం.రాజ్యాంగ విలువలకు ప్రజాస్వామికస్ఫూర్తికివిరుద్ధంగా ఉన్న జగన్మోహన్ రెడ్డి నిరంతృత్వ పాలనకి ప్రజలు చమరగీతం పాడే సమయం దగ్గరలోనేఉన్నదని,ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవడానికి, నియంతృత్వాన్నిఓడించడానికి రాబోవు రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు.ఈశాంతియుతబంద్.కార్యక్రమంలో, మండల అధ్యక్షులు బండి శేఖర్,కురుబపురుషోత్తం జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్,ఎస్. కృష్ణ సీనియర్ నాయకులు బి.గోపి, పాండు కుమార్, కసాపురం నందా, ఆటో రామకృష్ణ, గంగాధర్ కాపు సంక్షేమ నాయకులు బుర్ర అఖిల్,, కసాపురం,వంశీ, జనసైనికులు లారెన్స్, సూర్యనారాయణ, విజయ్ కుమార్, మారుతీ కుమార్ యాదవ్, రామకృష్ణ, ఆర్.సి సురేష్, అమర్ పెద్ద ఎత్తునతదితరులుపాల్గొన్నారు.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి



**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 11 (జన సూర్య (శ్రీ)**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బందు పిలుపు లో భాగంగా అనంతపురం నగరంలో కమలానగర్ సుభాష్ రోడ్ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాజుల ఆదన్న, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి ,మాజీ నగర్ టిడిపి అధ్యక్షులు బోయ కృష్ణకుమార్ , డిష్ ప్రకాష్ ,చెక్క నాగేంద్ర లను వన్టౌన్ సీఐ అరెస్టు చేసి 3 టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కలిసి చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు తెదేపా నాయకులు మాజీ కార్పొరేటర్ రాజారావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి దేవుళ్ళ మురళి టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు గుత్తా ధనుంజయ నాయుడు. నగర తెలుగు యువత అధ్యక్షుడు బొమ్మినేని శివ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి .డైమండ్ రఫీ. డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీప్రసాద్ గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు జీవానంద రెడ్డి టిడిపి వాల్మీకి సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ మనీ రవి చౌడయ్య సిపిఐ నాయకులు జగదీష్ లింగమయ్య మల్లికార్జున రామాంజనేయులు జనసేన పార్టీ నాయకులు ధనుంజయ బాబురావు ఈశ్వర్ రమణ మురళీకృష్ణ సంజీవ మేదర వెంకటేష్ రాయుడు ఆకుల అశోక్ విశ్వనాథ్ వీర మహిళలు జయమ్మ సరిత అనసూయ భాష అరెస్ట్ అయ్యారు

## టిడిపి, జనసేన నాయకులు ముందస్తు అరెస్టు



**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 11 (జన సూర్య (శ్రీ )** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ శాంతియుత బంద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ నాయకులు, విషయం తెలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్. మురళీధర్ తోపాటు సీనియర్ నాయకులు సద్దల చెనప్ప, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీ నరసింహ ,ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీధర్ రాయల్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ వి.జి.మణి సుబ్రహ్మణ్యం వెంకటాద్రి, మైనార్టీ రాష్ట్ర నాయకులు సైపుద్దీన్,జెనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్, కె.ఎల్.చోటు, తెలుగుయువత నాయకులు పవన్, అనిల్ నాయుడు, సునీల్ రాయల్,అంకె గంగాద్రి జెనసేన సైనికులు ఆకుల ప్రసాద్, జూటూరు మధు జయకృష్ణ,వాల్మీకి సుధాకర్ తదితర నాయకుల్ని ఉదయం అనంతపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది.

## పమిడిముక్కలలో బంద్ పాక్షికం



**పమిడిముక్కల, సెప్టెంబర్ 11:(జన సూర్య (శ్రీ )** స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం పై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుని సిఐడి అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో, ఆదివారం ఏసీబీ కోర్టు 14 రోజులపాటు రిమాండ్ విధించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు. అచ్చనాయుడు పిలుపుమేరకు సోమవారం రాష్ట్రబంద్ చేపట్టిన తెలుగుదేశం పార్టీ శ్రేణులను. పోలీసులు అదుపులోకి తీసుకొనడంతో పాటు కట్టుదిట్టమైన పోలీస్ గస్తీ నడుమ యధావిధిగా కొనసాగుతున్న వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లి బంద్ పాటించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరగా ఎక్కడికక్కడ పోలీసులు దగ్గరుండి వారి చర్యలను అడ్డుకొనడంతో బంద్ పాక్షికంగా కొనసాగింది.

# నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శరవేగంగా మచిలీపట్నం పోర్టు పనులు !!

కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ) :** నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వివిధ పనులు పురోగతిలో ఉన్నాయని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుండి సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో వివిధ పోర్టుల అభివృద్ధి పనుల పురోగతిపై వరుసగా సమీక్షించారు. పోర్టు, రెవెన్యూ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గని మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనుల గురించి సిఎస్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మచిలీపట్నం పోర్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మొత్తం 2,075 మీటర్ల సౌత్ బ్రేక్ వాటర్ నిర్మాణంలో ఇప్పటికి 650 మీటర్ల దూరం సముద్రంలోనికి పటిష్టంగా చొచ్చుకుపోతున్నట్లు చెప్పారు. అదేవిధంగా సముద్రంలో నార్త్ బ్రేక్ వాటర్ నిర్మాణం 250 మీటర్ల దూరం పూర్తయిందని తెలిపారు.
రైల్, రోడ్ కనెక్టివిటీకి సంబంధించి మూడు దశల్లో చేపట్టే రహదారి అభివృద్ధి పనులకు బీచ్ రోడ్డు నుండి బ్రేక్ వాటర్ వరకు రహదారి పనులు ప్రారంభమైనట్లు కలెక్టర్ చెప్పారు. రెండవ, మూడవ దశల్లో రహదారి అభివఅద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టర్నింగ్ సర్కిల్ ఏరియా వద్ద ల్యాండ్ సైడ్ డ్రెడ్జింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పోర్టు పనుల నిర్మాణంకు సంబంధించి సాంకేతికపరమైన ఎక్విప్మెంట్ మొత్తం మచిలీపట్నం పోర్టుకు వచ్చిందని చెప్పారు. అదే విధంగా బెర్త్ రిలేటెడ్ ఫైలింగ్ కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నట్లు కలెక్టర్ పి రాజాబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివయ్య, రైట్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ జగదీష్, మెఘా ఇంజనీరింగ్ సంస్థ తరుపున రాఘవేంద్రరావు, కలెక్టరేట్ తహసిల్దార్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేదేలేదు

ఇదిరాక్షస పాలన బిపెద్దరాసు సుబ్రమణ్యం



**బుక్కపట్నం సెప్టెంబర్ 11 ( జన సూర్య శ్రీ) :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కట్నం మండల కేంద్రములో పెద్ధరాసు సుబ్రమణ్యం ఆయన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో రాక్షస పాలన కొనసాగుతుందని ధ్వజమెత్తారు. అక్రమ కేసులు పెడుతున్నారని వాపోయారు. గత మూడు రోజులుగా ఉదయం న్యూస్ పేపర్ కంటే ముందుగానే పోలీసులు ఇంటి దగ్గరకి వచ్చి గృహ నిర్బంధం అంటున్నారు. రాత్రి వరకు కూడా పోలీసులు వెళ్ళడం లేదు. వృత్తి రీత్యా నాకు కళాశాలలు ఉన్నాయి గత మూడు రోజులుగా కనీసం ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వకుండ గృహ నిర్భంధం చేస్తున్నారు. ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మలుగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. శాంతి యుతంగా బంద్ ప్రకటించడం కూడా తప్పు పడుతున్న ఈ ప్రభుత్వానికి కాలం చెల్లింది. వచ్చే ఎన్నికల్లో సైకో జగన్ రెడ్డి కి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ తేదేపా శ్రేణులు, కార్యకర్తలు సమన్వయం తో కలిసి కట్టుగా శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి తెదేపా శక్తి సామర్థ్యాలు చూపిస్తామని ఆయన తెలిపారు.

# ప్రతిపక్షాల గొంతు ఎంత నొక్కినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం- టీడీపీ,జనసేన

**మచిలీపట్నం సెప్టెంబర్ 11 (జనసూర్య శ్రీ) :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ ఒక నియంత పాలకుడు లాగా పరిపాలన సాగిస్తున్నాడు. అందుకు నిదర్శనం 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం కలిగిన మాజీ ముఖ్యమంత్రి అయినటువంటి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేసి వ్యవస్థలన్నీ మేనేజ్ చేసుకుంటూ ఒక కుట్రపూరితంగా రిమాండ్ కు పంపించడం అంటూ కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు స్వగృహం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారారు. సమావేశంలో మాజీ మంత్రివర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రనాథ్ మరియు మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ మరియు మచిలీపట్నం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని టిడిపి చేపట్టిన రాష్ట్ర బంద్ కు కృష్ణాజిల్లా జనసేన పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అలాగే వారి మంత్రులు చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ తమ సభల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడం అలాగే వారి సభలకు లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఒక కుట్ర పూర్వకంగా చంద్రబాబు నాయుడు గారిని రిమాండు పంపించారని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర పోలీసులు అడ్డం పెట్టుకొని ప్రభుత్వ అరాచకాలపై గొంతెత్తే వారిపై అక్రమంగా కేసులో బనాయిస్తున్నారని అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి పార్టీ కార్యకలాపాలకు హాజర అవ్వాలని చెప్పేసి హైదరాబాదులో ఉన్న ప్రత్యేక విమానం కోరగా ఇవ్వకపోగా రోడ్డు మార్గం ద్వారా వస్తున్న వారిని ఎన్నో ఆటంకాలు ఇబ్బందులు అడ్డంకులు పెట్టి రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. అంతేకాకుండా



ప్రజల్లో వైసిపి ప్రభుత్వంకి వస్తున్న వ్యతిరేకతకు రానున్న ఎన్నికల్లో తన ఓడిపోతానని గ్రహించి ఇటువంటి బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని. అదేవిధంగా చంద్రబాబు నాయుడు రిమాండ్ కు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్ ప్రకటించగా రాష్ట్రంలోని అన్ని వర్గాలవారు వ్యాపార వర్తకులు వాణిజ్య షాపులు స్వచ్ఛందంగా మూసివేసి ఈ బంద్ కు మద్దతు ప్రకటించి విజయవంతం చేస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు అరెస్టులు అడ్డంకులు పెట్టిన ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతూ ప్రజల తరఫున పోరాడుతామని అదేవిధంగా ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మరి ముఖ్యంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృష్ణాజిల్లా జనసేన పార్టీ నాయకులకు బంద్ కు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన సీఎం జగన్ చంద్రబాబుని అరెస్ట్ చేసి చేయరాని తప్పు చేశారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 14 యేళ్ళ సీఎంగా పని చేసి రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చిన దార్శనికుడు చంద్రబాబుని చేయని నేరానికి అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని ఖండించిన రవీంద్ర మీడియాతో మాట్లాడారు. రాజకీయ ప్రేరేపిత మైనది స్కిల్ డెవలప్మెంట్ కేసు. ఇందులో చంద్రబాబు కీఎటువంటి ప్రమేయం లేదన్నారు. చంద్రబాబుని అరెస్ట్ చేసినందుకు జగన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జగన్మోహనరెడ్డి అరాచక పాలనపై అన్ని పక్షాలు ఏకమయ్యాయని.. జగన్ పతనం ప్రారంభమైందని రవీంద్ర అన్నారు. బందుకు సహకరించిన రాజకీయ పక్షాలకు ముఖ్యంగా జనసేన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో సైతం బంధు ప్రభావం .



**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 11, (జనసూర్య శ్రీ) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆదివారం రిమాండ్ కు తరలించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సోమవారం నిర్వహించిన రాష్ట్ర బంద్ కారణంగా పుట్టపర్తి మండలంలో గ్రామీణ ప్రాంతాలలో సైతం బందు ప్రభావం కనిపించింది. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి, వెంగళమ్మ చెరువు ,మామిళ్ళ కుంట , యనుములపల్లి గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ర్యాలీ , రాస్తారోక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగళమ్మ చెరువు గ్రామంలో తెలుగుదేశం శ్రేణులు ఉదయమే గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, సొసైటీ ,అనంత గ్రామీణ బ్యాంకు, గ్రామ సచివాలయం, దుకాణాలను మూయించారు. అదేవిధంగా పెడపల్లి గ్రామంలో తెలుగుదేశం నాయకులు శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు గోరంట్ల -ధర్మవరం ప్రధాన రహదారిలో బైఠాయించి రాస్తారో నిర్వహించారు. కొంతసేపు ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పుట్టపర్తి రూరల్ ఎస్సై దాదా పీర్ పెడపల్లికి చేరుకొని నాయకులను అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో స్వచ్ఛందంగా దుకాణాలను మూసేశారు. వెంగళమ్మ చెరువు గ్రామంలో పుట్టపర్తి- కదిరి ఆర్టీసీ బస్సులను అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న నాయకులను పుట్టపర్తి రూరల్ ఎస్సై దాదా పీర్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని కొంతమంది అర్బన్ స్టేషన్ కు కొంతమందిని రూరల్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి వారికి విశేష పూజలు..

-దిన దిన అభివృద్ధి చెందుతున్న ఆలయం.



**కుందుర్పి, సెప్టెంబర్ ,11, (జనసూర్య శ్రీ):-** మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన అపార ఘన చరిత్ర కలిగిన వీరభద్ర స్వామి దేవాలయంలో సోమవారం శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి వీరభద్ర స్వామి జీర్ణోదరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకుడు మంజునాథ వేద పండితుడు మంత్రం నడుమ గణ ,రుద్రహెూమం, నవగ్రహాల పూజ, రుద్ర రాభిషేకం, ఆకు పూజ ,పుష్పాలంకరణ, చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళహారతి , ప్రత్యేక పూజ కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. చౌడేశ్వరి అమ్మవారు, వీరభద్ర స్వామికి వివిధ రకాల పూలమాలతో అరటి కొబ్బరి మామిడి పచ్చటి తోరణాలతో శోభాయ మానంగా అలంకరించారు. వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాన్ని దేవాలయం చుట్టూ మూడు ప్రదర్శనలు చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ దేవాలయం దినదిన అభివృద్ధి చెందడానికి తిలకించిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తాదులు అధిక సంఖ్యలో విచ్చేసి, మొక్కులు చెల్లించి, తమ చల్లగా దీవించాలని కోరుతూ స్వామి అనుగ్రహం పొందారు. అనంతరం భక్తాదాలకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బళ్లారి, బెంగళూరు, ఎరడకేరా, పిల్లల పల్లి, పెనుగొండ, రంగసంద్రం, మండలంలోని వివిధ గ్రామాల్లో మహాదేవపురం, గ్రామాల నుండి భక్తాదులు హాజరయ్యారు. ఈ దేవాలయం జిల్లాలో మరెక్కడా లేనివిధంగా భూమట్టానికి 20 అడుగుల లోతులో నిర్మించడం భిన్నంగా కలదు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షుడు, నాగభూషణం, కార్యదర్శి, విశ్వనాథ్, కోశాధికారి, నాగరాజు, రాజు కమిటీ సభ్యులు, శివానందప్ప, కొడుకు ,అమరేశ్వర ఉపాధ్యాయుడు,జర్నలిస్ట్ కోదండ రాములు, రేవన్న, రామ్మూర్తి నాయుడు, భక్తదులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**మదనపల్లి సెప్టెంబర్ 11 (జనసూర్య శ్రీ) :** రాజంపేట ఎంపీ, లోకసభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినాన్ని మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైసిపి నాయకులు మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మిథున్ రెడ్డి జన్మదినాన్ని సందర్భంగా సోమవారం మదనపల్లి పట్టణ సమీపంలోని స్థానిక బికేపల్లి వైఎస్ఆర్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ వారసుడిగా మిథున్ రెడ్డి తన అనుచర వర్గాన్ని రోజు రోజుకి పెంచుకుంటున్నట్లు చెప్పారు. వైసిపి నాయకులు కార్యకర్తలకు సముచిత స్థానం ఇస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అతి చిన్న వయసులోనే రెండుసార్లు ఎంపీగా గెలిచి ప్రస్తుతం పార్లమెంటు ప్యానల్ స్పీకర్ గా కొనసాగడం సంతోషమన్నారు. రాజకీయాల్లో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను తన ఆధ్వర్యంలో జరగడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో బికేపల్లి సాంబ, రాజన్న, రమేష్, తిరుపాల్,చంద్ర,మల్లెల ఫౌండేషన్ సభ్యులు మల్లెల నరేందర్ రెడ్డి ,నాగరాజ, జ్యోతి, సుధీర్, కిట్టన్న,హరీష్, సలీం, ప్రవీణ్ రాయల్, వెంకీ, కిషోర్, అనంత బాలకృష్ణ, నాన్నవరం కృష్ణ , పృద్వి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు,

# అక్రమ అరెస్టులతో రాజ్యాంగాన్ని మార్చలేరు

**లక్కిరెడ్డిపల్లె: సెప్టెంబర్ 11 (జన సూర్య శ్రీ) :** అరాచక ప్రభుత్వానికి ప్రజలు తొందరలోనే బుద్ధి చెప్తారు...మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డినియోజకవర్గం లక్కిరెడ్డిపల్లెలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి అక్రమంగా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అనంతరం రమేష్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ14 సంవత్సరాలు సీఎంగా చేసిన వ్యక్తిని ఇలా తప్పుడు కేసులు పెట్టి,తప్పుడు సాక్షాలు చూపించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం సిగ్గుచేటు అన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ఇలాంటి రాజకీయాలు చేయడం ప్రజలు ఎన్నడూ చూడలేదు అన్నారు. గతంలో ఎఫ్ఐఆర్ లో లేని పేరును ఇప్పుడు చేర్చి చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం చాలా బాధాకరం అన్నారు. దీనికి నిరసనగా మేము శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే మమ్మలను అక్రమంగా అరెస్టు చేయడం ఏంటి అని నిలదీశారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదనిహెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజలందరూ కూడా చంద్రబాబు నాయుడు తొందరగా బెయిల్ రావాలని దేవుడికి పూజలు నిర్వహిస్తున్నారన్నారు. ఇలాంటి అరాచక పాలన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తున్నారన్నారు. తొందరలోనే ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి,సర్పంచ్ చినరాయుడు,ఎంపీటీసీ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ గోవింద వెంకటేష్, బడుగు వాసుదేవుడు ,డాక్టర్ షఫీ నాయక్, షేక్ రిజ్వాన్, షేక్ మన్సూర్ ,రవి రెడ్డి, సర్పంచ్ కేశవయ్య,చలపతి అజంతుల్లా టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతియుతంగా టిడిపి నేతలు నిరసన



**కొండాపురం సెప్టెంబర్ 11 ( జన సూర్య శ్రీ )** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా సోమవారం కొండాపురం గ్రామంలో శాంతియుతంగా మండలంలోని నాయకులు, కార్యకర్తలు,నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొండాపురం స్టేట్ బ్యాంకు వద్ద ఉన్న సర్కిల్ నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలీ బాల్ క్రీడాకారుల సమక్షంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు....




**మదనపల్లి సెప్టెంబర్ 11(జనసూర్య శ్రీ) :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు అన్నమయ్య జిల్లా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ బాల గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సోమవారం జి అర్ టి గ్రౌండ్ లో వాలీ బాల్ క్రీడాకారుల సమక్షంలో మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి రాజకీయ గొప్పతనాన్ని అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజ, ట్రాక్టర్ రవి,ఈశ్వర్, ప్రత్యూష్ రాజు, యశ్వంత్,అలీ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యం.



**లేపాక్షి ,సెప్టెంబర్ 11, (జన సూర్య శ్రీ):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ పట్టణ అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక పేర్కొన్నారు పట్టణ పరిధిలోని 31వ వార్డ్ అహమ్మద్ నగర్ లో కౌన్సిలర్ చిన్నమ్మ నాగరాజు ఆధ్వర్యంలో 10.5 లక్షల రూపాయలతో నిర్మించనున్న మురుగునీటి కాలువ నిర్మాణానికి హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు భూమి పూజ చేశారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సర్వమత ప్రార్థనల్లోపాల్గొన్నారు. అనంతరం దీపిక మాట్లాడుతూ, డ్రైనేజ్ పనులను సక్రమంగా, సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కాంట్రాక్టర్ కు సూచించారు. పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ,మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ, కౌన్సిలర్లు షాజియా, ఆసిఫ్, వైయస్సార్ సిపి నాయకులు ఎస్ ఎం ఫారూఖ్, సీఎం సాదిక్ సిపిసి,మోహన్, డిష్ చాంద్ బాషా, ముస్తఫా, సచివాలయ కన్వీనర్ ఫారుక్, ఇర్ఫాన్ ,ఫయాజ్ , షబ్బీర్, ఇంతియాజ్, మున్సిపల్ కాంట్రాక్టర్ వై సి ప్రభాకర్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జనార్ధన్,ఇంజనీరింగ్ సిబ్బంది,వార్డ్ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితర నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలుపాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆటో డ్రైవర్ మృతి.




**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 11 (జనసూర్య శ్రీ) :** ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన పుట్టపర్తి మండల పరిధిలోని అగ్నిమాపక కేంద్రం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల మేర అమడగూరు మండలం కొట్టువారి పల్లి కి చెందిన సురేంద్రనాయక్ (27). సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద అద్దె ఇంట్లో ఉంటూఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడని, ఆర్థిక ఇబ్బందులు కారణంగా మనస్థాపం చెంది ఆదివారం అగ్నిమాపక కేంద్రం సమీపంలో చెట్టుకు ఊరు వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని తెలిసింది, కొట్టువారి పల్లి లోని వారి బంధువులకు, తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. కేసు పుట్టపర్తి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పుట్టపర్తి రూరల్ ఎస్సై దాదా పీర్ పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# శ్రీలంకలో సైంధవ్ మూవీ



విక్టరీ వెంకటేష్ 75వ మైలురాయికి చేరుకున్నాడు. హిట్ సిరీస్‌తో క్రైమ్ థ్రిల్లర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సైలేష్ కొలను దర్శకత్వంలో తన ప్రతిష్టాత్మక 75వ సినిమా చేస్తున్నాడు. సైంధవ్ పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమా క్రిస్మస్ వీక్‌ను లాక్ చేసుకుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ గట్రా సినిమాపై వీర లెవల్లో అంచనాలు పెంచేశాయి. పైగా చాలా కాలం తర్వాత వెంకీ నుంచి సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా వస్తుండటంతో ఫ్యాన్స్‌తో పాటు సగటు సినీ ప్రేక్షకులలో సైతం తీవ్ర ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాలో సరికొత్త యాక్షన్ ఎపిసోడ్‌లను రూపొందించే పనిలో పడ్డారట చిత్రబృందం. ఇక ఇటీవలే ఈ సినిమా యూనిట్ శ్రీలంకకు బయల్దేరింది. శ్రీలంకలో ఓ భారీ షెడ్యూన్‌ను ప్లాన్ చేశారట. కాగా తాజాగా షెడ్యూల్ ప్రారంభమైంది. ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు కొంత టాకీ పార్టును కూడా చిత్రీకరించనున్నారట. సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉండబోతున్నాయని ఇన్ సైడ్ టాక్. ముఖ్యంగా ఈ సినిమాలో బ్లాక్ మేజిక్ కీలక పాత్ర పోషించనుందట. ఇదే కాన్సెప్ట్‌కు బలమైన డాటర్ సెంటిమెంట్‌ను జోడించి ఆసక్తికర కథగా సైలేష్ ఈ చిత్రాన్ని మలిచాడని తెలుస్తుంది. హిట్ సిరీస్‌తో థ్రిల్లర్ సినిమాలను తెరకెక్కించడంలో దిట్ట అని పేరు పొందిన సైలేష్.. ఈ సినిమాతో అసలు సిసలైన థ్రిల్లర్ అంటే ఏంటో చూపించబోతున్నాడట. ముఖ్యంగా జంప్ స్కేర్ సీన్స్ పుష్కలంగా ఉండబోతున్నాయని తెలుస్తుంది. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను నిహారిక ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్ రూపొందిస్తుంది.

# అందానికే అసూయ పుట్టేలా సంయుక్త మీనన్



ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే టాలెంట్‌తో పాటు గంపెడు అదృష్టం కూడా ఉండాలని పలువురు చెబుతుంటారు. అదృష్టం లేకపోతే అవకాశాలు సైతం గుమ్మం దగ్గరికి వచ్చి వెనక్కి వెళ్లిపోతాయట. అలా అదృష్టాన్ని అరచేతిలో పట్టుకొచ్చుకున్న బ్యూటీ సంయుక్త మీనన్. గతేడాది రిలీజైన భీమ్లానాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత పట్టిందల్లా బంగరమే అన్నట్లు ఆమె తెలుగులో చేసిన నాలుగు సినిమాలు బంపర్ హిట్లే. దాంతో ఈ అమ్మడుని టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అంటూ వర్ణిస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో డెవిల్ ఒకటి. కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు నవీన్ మేడారం దర్శకుడు. తాజాగా ఈ సినిమా నుంచి సంయుక్త మీనన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. చేతిలో కొబ్బరి కాయ, పూలమాలతో ఉన్న బుట్టను పట్టుకుని దేవుడికి పూజా చేయడానికి వెళ్తున్నట్లు ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో సంయుక్తం తెలుగు తనం ఉట్టి పడేలా.. చాలా అందంగా కనిపిస్తుంది. చుట్టు గోపురాలు, గంట, తెల్లటి పావురాలు.. ఇలా పోస్టర్ మంచి పాజిటీవ్ వైబ్‌ను క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాలో సంయుక్త నిషాదగా కనిపించనుంది. పీరియాడిక్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ బ్రిటీషర్‌లకు సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు

ఇప్పటికే రిలీజైన టీజర్ జనాల్లో మంచి క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్‌రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో చాలా బాగున్నాడు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పుష్పరాజ్ వచ్చేస్తున్నాడు

టాలీవుడ్, పాన్ ఇండియా మూవీ లవర్స్‌తోపాటు గ్లోబల్ ఇండస్ట్రీ ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ పుష్ప ది రైజ్‌కు కొనసాగింపుగా అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్‌కు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. పుష్ప ది రూల్ సినిమా నుంచి బిగ్గెస్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చేస్తుంది.. రూలింగ్ ఫ్రమ్ బాక్సాఫీస్.. అని మైత్రీ మూవీ మేకర్స్ టీం ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మేకర్స్ పెట్టిన సస్పెన్స్‌కు తెరదించారు. పుష్ప ది రూల్ నుంచి రాబోతున్న ఆ ప్రకటన మరేంటో కాదు. పుష్ప ది రూల్ విడుదల తేదీ ఎప్పుడనేది తెలియజేశారు మేకర్స్. పుష్ప ది రూల్ 2024 ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి పుష్ప రాజ్ మళ్లీ వస్తున్నాడు.. అంటూ మేకర్స్ షేర్ చేసిన లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కించిన ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఫహద్ ఫాసిల్ జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సీక్వెల్ కోసం సుకుమార్-అల్లు అర్జున్ టీం ఇరగదీసే కొత్త హుక్ స్టెప్స్ రెడీ చేసిందట. పార్ట్ 1కు అదిరిపోయే మ్యూజిక్ ఆల్బమ్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ నుంచి మరో చార్ట్ బస్టర్ ఆల్బమ్ ఉండబోతుందని ఇప్పటికే తెలియజేశారు సుకుమార్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఫస్ట్ పార్టును మించిన బడ్జెట్‌తో సీక్వెల్‌ను తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా నటించిన కన్నడ సోయగం రష్మిక మందన్నా రెండో పార్టులో కూడా సందడి చేయబోతుంది.




# ఇప్పుడిదే ట్రెండ్ అంటోన్న హీరోయిన్



తమిళ్ ఇండస్ట్రీలోని స్టార్ హీరోయిన్లలో అతుల్య రవి ఒకరు. 2017లో కాదల్ కన్ కట్టుడే తో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అతుల్య రవి. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ డమ్ సొంతం చేసుకుంది.ఇక ఇటివలే యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన మీటర్ తో తెలుగులో అడుగుపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అతుల్యకు వర్జినిటీకి సంబంధించిన కొన్ని ప్రశ్నలు ఎదురయ్యాయి.తమిళ్ ఇండస్ట్రీలోని స్టార్ హీరోయిన్లలో అతుల్య రవి ఒకరు. 2017లో కాదల్ కన్ కట్టుడే తో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అతుల్య రవి. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ డమ్ సొంతం చేసుకుంది.ఇక ఇటివలే యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన మీటర్ తో తెలుగులో అడుగుపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అతుల్యకు వర్జినిటీకి సంబంధించిన కొన్ని ప్రశ్నలు ఎదురయ్యాయి.వర్జినీటి కోల్పోవడానికి సరైన వయస్సు ఏదని మీరు అనుకుంటున్నారు ?.. అని ప్రశ్నించగా.. అతుల్య స్పందిస్తూ.. తన అభిప్రాయం ప్రకారం 21 నుంచి 25 ఏళ్లు వయసు కరెక్ట్ అనిపిస్తోందని చెప్పుకొచ్చింది.అలాగే పెళ్లికి ముందు లైంగిక చర్యలో పాల్గొనడం సరైందేనా ? లేక పెళ్లి తర్వాత మంచిదా ?.. అని ప్రశ్నించగా.. ఇందుకు అతుల్య సూటిగానే స్పందించింది. తన అభిప్రాయం ప్రకారం పెళ్లి తర్వాతే లైంగికరమైన రిలేషన్ షిప్ ఉత్తమమని... అది మన ఆచార వ్యవహారాలు, సంస్కృతికి అద్దం పడుతోందని చెప్పుకొచ్చింది. లివ్ ఇన్ రిలేషన్ షిప్స్ వల్ల ఈ మధ్య కాలంలో చాలా మార్పులు వచ్చాయి. ఈ జనరేషన్లో రిలేషన్స్ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకరితో రిలేషన్ లో ఉండడమనేది అది వారి వ్యక్తిగత నిర్ణయం. దీనిపై ఎవరికీ అధికారం లేదు. అయిత వివాహమే అన్నిటికంటే బెస్ట్ రిలేషన్ అని చెప్పుకొచ్చింది అతుల్య.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159